# మంత్రి శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టిన మహిళా నాయకురాళ్లు



16వ పేజీలో...

**కాటారం, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించు కొని హైదరాబాద్ బంజారహిల్స్‌లోని మినిష్టర్ క్వార్‌టర్స్‌లో రాఖీలు కట్టి శుభాకాంక్షలను తెలియజేశారు.



వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 10, ఆగష్టు 2025
16 పేజీలు

# అమాత్యులారా ఏజెన్సీలో అభివృద్ధి జాడేది?









**బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్**

ములుగు జిల్లాలో రోజురోజుకి ధ్వంసం అవుతున్న రహదారులు, నత్తనడక నడుస్తున్న వంతెనల నిర్మాణ పనులపై ప్రభుత్వానికి, అధికారులకు చిత్తశుద్ధి లేదా అని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త.సురేందర్ ప్రశ్నించారు. నేడు ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక, అంకితభావంతో ముందుకు కదలాలన్నారు. హంగు ఆర్భాటాలతో అభివృద్ధి పనుల శిలాఫలకాలు ఆవిష్కరించడమే తప్ప అధికార పార్టీ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా పార్టీ పేదలకు సన్న బియ్యం పంపిణీ, పేదలకు ఇండ్ల మంజూరు వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సాయంతోనే రాష్ట్ర ప్రభుత్వం మనుగడ సాగిస్తుందన్నారు.

వివరాలు 7 లో..

- రహదారుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏది?...
- ఉత్సవ విగ్రహాలుగా ఐటీడీఏ పాలకమండలి..
- అనారోగ్యం పాలైతే నేటికీ జోలే కడుతున్న గూడెలు
- లిఫ్ట్ ఇరిగేషన్ల పునరుద్ధరణ పై పట్టింపేది...
- తలాపునె గోదారున్నా... పొలాలన్నీ ఎడారులే...
- సహజ వనరుల దోపిడీకే ప్రభుత్వం పెద్దపీట...
- కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం మనుగడ...
- రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి..

2వ పేజీలో...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మురళినాయక్



16వ పేజీలో...

# న్యూ శాయంపేట పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం



9వ పేజీలో...

## రూ, 90 లక్షల 50 వేలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన న్యూ శాయంపేట పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తామని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో బోనాల పండుగ వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేట డివిజన్లో పోచమ్మ తల్లి ఆలయం వద్ద స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు అభ్యర్థన మేరకు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రూ ,90 లక్షల 50 వేల రూపాయలుతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

# నేడు జిల్లాకి ఆరుగురు మంత్రులు రాక

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం, సమ్మక్కసాగర్ ఆనకట్టను, దేవాదుల పంపు హౌస్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు. భట్టివిక్రమార్క,రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లుభవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి. వెంకట్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమ్మక్కసాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన పంపింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

# వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లకై దరఖాస్తుల స్వీకరణ

వ్యవసాయ యాంత్రీకరణ 20 25

రైతు బీమా 20 25 దరఖాస్తుల స్వీకరణ

వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ జాన్మియా

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఆగస్టుం 9** వ్యవసాయ యాంత్రీకరణ 202526లో భాగంగా అందుకు కావలసిన పనిముట్లను సబ్సిడీపై పొందడానికి ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓ కి రైతులు దరఖాస్తు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు, మహమ్మద్ జానిమియా తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, లతో పాటు ఐదు ఎకరాల లోపు గల జనరల్ రైతులకు మరియు మహిళా రైతులకు 50 శాతం, ఇతరులకు 40శాతం సబ్సిడీతో పనిముట్లను అంద జేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న పనిముట్ల వివరాలను ఆయన వెల్లడించారు. బ్యాటరీ, మాన్యువల్, పంపులు, పవర్ స్ప్రేయర్లులు, రోటవేటర్లు, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్లర్లు, డిస్క్ హేరో, కల్టివేటర్, లీఫ్ ప్లవ్, బండ్ ఫార్మర్, పవర్ టిల్లర్, స్ట్రా బేలర్ అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న పనిముట్లను సబ్సిడీపై పొందడానికి రైతులు దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ పనిముట్ల కోసం ఆర్ సి. బుక్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఈనెల 13 లోగా దరఖాస్తులను



ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓ కి అందజేయాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ..రైతు భీమా వానాకాలం 2025.. 2025 సంవత్సరానికి సంబంధించి రైతు బీమా కొరకు దరఖాస్తులు తీసు కోవడం జరుగుతుంది. 05.06.2025 నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చి, ఆధార్ కార్డు ప్రకారం 14.08.1966 నుండి 14.08.2007 సంవత్సరాల మధ్య జన్మించి, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న రైతులు రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి మీ యొక్క దరఖాస్తు లను స్వయంగా పట్టాదారు (రైతు)వచ్చి దరఖాస్తు చేసు కోవాల్సిందిగా వ్యవసాయ శాఖ తరపున తెలియజేయడం జరుగుతున్నది. గతంలో రైతు బీమా చేయించుకొని నామిని మార్చుకో తలచిన వారు కూడా స్వయంగా వచ్చి తమ దరఖాస్తులు సమర్పించగలరు.రైతుభీమా కొరకు కావలసిన పత్రాలు.రైతు పట్టాదారు పాస్ పుస్తకంభీమా చేయించుకొనే రైతు ఆధార్ కార్డునామినీ ఆధార్ కార్డుగమనిక : భీమా చేయించుకొనే రైతు తప్పనిసరిగా రావాలి.గడువు తేది. 13.08.2025

# అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

రక్షాబంధన్.. ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్. ప్రభాతవార్త .ఆగస్టుం9** రాఖీ పౌర్ణమి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన మహిళలు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ :అన్నా చెల్లెలు, అక్కా తమ్ముల ఆత్మీయ అనుబంధానికి రక్ష బంధన్ ప్రతీకగా నిలుస్తున్నదన్నారు.. సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళలను తమ సోదరీమణులుగా భావించి, అండగా ఉన్నప్పుడే అందరికీ నిజమైన సార్ధకత లభిస్తుందన్నారు..సోదర, సోదరీమణులు ఒకరికొకరు అండగా, అప్యాయతలు నిండుగా చేసుకునే పండుగ రాఖీ పౌర్ణమి అన్నారు., తన సోదరుడు గొప్పగా ఉండాలని, తనకు కొండంత అండగా నిలవాలని ఆకాంక్షి స్తూ సోదరి కట్టే రక్ష ఈ రాఖీ.. రాఖీ పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు..మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించింది అని అన్నారు. ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని తెలిపారు..

# ఈదులూరులో ఘనంగా కాటమయ్య బోనాలు

*కట్టంగూర్, ఆగస్టు 9, ప్రభాతవార్త,*

గౌడ కులస్తుల ఆరాధ్య దైవం ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలను మండలంలోని ఈదులూరులో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గత వారం రోజుల నుంచి భక్తులు శివ మాలధారణ చేశారు. రెండు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో శనివారం నాడు ఆలయం వద్దకు గౌడ కులస్తులంత కుటుంబ సమేతంగా వెళ్లి జలబిందెల ద్వారా జలాభిషేకం, గంపలను బోనాలను ఎత్తుకొని తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా కిటకిటలాడింది. ఆదివారం తెల్లవారుజామున కళ్యాణ మహోత్సవం జరుగుతుందని గౌడ సంఘం అధ్యక్షులు గుడుగుంట్ల వెంకన్న గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఈదులూరు మాజీ సర్పంచ్ అయితగోని నారాయణ, పనస యాదయ్య, దేశిని రామకృష్ణ, దండేంపల్లి సత్తయ్య, దండేంపల్లి కృష్ణయ్య, గుడుగుంట్ల రామస్వామి గౌడ్, గాజుల శ్రీనివాస్ గౌడ్, గుడుగుంట్ల నగేష్, వెంకటయ్య, సైదులు, పోలగోని బిక్షం, గుడుగుంట్ల బుచ్చిరాములు, పెద్ద ఎత్తున గౌడ కులస్తులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలు ఇళ్లు చేరే.. అన్నదమ్ములు మురిసిపోయే

*చిట్యాల రూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త :*

ఆత్మీయత, అనురాగానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను చిట్యాల మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు బొట్టు పెట్టి, రాఖీలు కట్టారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సుఖ సంతోషాలతో జీవించాలని కోరు కున్నారు. అనంతరం సోదరులు తోబుట్టువుల ఆశీస్సులు తీసుకుని, తమకు తోచిన కట్నకానుకలు అందజేశారు. రక్త సంబంధీ



కులంతా ఒక చోట చేరడంతో ఇళ్లల్లో సందడి వాతావరణం నెలకొంది. తోబుట్టువు లకు రక్షాబంధన్ ఆత్మీయ చిహ్నంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.



# ఈనెల 13న రాంపూర్ బోణాల పండుగ ఉత్సవాలు

"రాంపూర్ గ్రామప్రజలు సన్నద్ధం ".

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఈనెల బుధవారం ఉత్తరాభాద్ర నక్షత్ర యుక్త బహుళ పంచమి (ఆశ్లేష కార్తె రెండవ పాదం) నాడు శుభదినంగా పరిశీలించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దినదినాభి వృద్ధి చెందాలని కోరుకుంటూ,రాంపూర్ గ్రామ ప్రజానీకానికి సంబంధించి నటువంటి అభ్యుదయ కాలనీలో ఉన్నటువంటి,ముత్యాలమ్మ అమ్మవారి గుడిలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించుటకు, రాంపూర్ ప్రజలు సర్వసన్నద్ధం చేసుకుని ఎప్పటి మాదిరిగానే ఆనవాయితీ ప్రకారంగా 13వ తారీకు బుధవారం ఉదయం పూటవిశ్వబ్రాహ్మణులు అమ్మవారికి శుద్ధోదకస్నానం, వస్త్రాభరణములు అలంకరణ చేసి ధూపదీప నైవేద్యములు సమర్పించెదరు .అదేరోజు సాయంత్రం గ్రామస్తులందరూ వారి వారి గృహముల నుండి సత్ సాంప్రదాయ బద్ధంగా సంపూర్ణ అలంకరణలతో భోణములను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించగలరని ముత్యాలమ్మ అమ్మవారి గుడి నిర్మాణ నిర్వహణ కర్తలు రాంపూర్ విశ్వ బ్రాహ్మణులు కోరనైనది.

# మండల వ్యాప్తంగా అన్న చెల్లెలు అనుబంధానికి నూతనోత్సాహం

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**గోవిందరావుపేట: ప్రభాతవార్త.** శనివారం మండలంలో ప్రతి గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.పసర రాంపూర్ గ్రామంలో రాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని, చెల్లి చెంతకు చేరుకొని సన్నీ చెల్లెతో రాకి కట్టించుకొని, చెల్లెను ఆశీర్వదించినాడు. రాఖీ పండుగ సందర్భంగా అన్నా చెల్లెలు, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా, ఉదయం నుంచే మహిళలు కొత్త దుస్తుల్లో, అలంకారమైన రాఖీలతో, తీపి వంటకాలతో సోదరుల ఇళ్లకు తరలివెళ్లారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పండుగ ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. తల్లిదండ్రులు చిన్నారులకు రాఖీ సంప్రదాయం ప్రాముఖ్యతను చెప్పి బంధాన్ని బలోపేతం చేశారు. స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.చిన్నారుల చేత రాఖీలు కట్టించి, సోదరత్వ భావనను పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారుపండుగతో బజార్లలో రాఖీలు, స్వీట్లు, బహుమతుల అమ్మకాలు పెరిగి వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు. "రాఖీ కేవలం ఒక దారం కాదు.. అది అనుబంధాన్ని కాపాడే ప్రమాణం" అని స్థానిక పెద్దలు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహార కార్యక్రమం

**నకిరేకల్. ప్రభాతవార్త. ఆగస్టు.ం 9** నకిరేకల్ నవ్య క్లబ్ సహకారంతో నకిరేకల్ లయన్స్ క్లబ్ నేతృత్వంలో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి లో గల రోగుల అటెండెన్స్ కు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది నకిరేకల్ నవ్య క్లబ్.. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్ రమాదేవి రేపాల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ డిస్టిక్ చైర్మన్లు ఎర్ర శంభు లింగారెడ్డి ఎన్ రామ్మోహన్రావు ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి క్లబ్ కార్యదర్శులు సూర్యచంద్రరావు పద్మజ టీ ప్రభాకర్ రావు వరకాంతం నారాయణరెడ్డి ఉప్పల సంతోష్ శివకోటి ఆంజనేయులు బచ్చు పల్లి మునీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో సామూహిక గాయత్రీ ధార

*చిట్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త,*

మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని పద్మశాలి కులస్తులు గాయత్రీ ధారణ మహోత్సవ పూజా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శివాలయంలో శనివారం భక్తిశ్రద్ధలతో, మంత్రోచ్చారణలతో సామూహిక గాయత్రీ ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, చేపూరి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, గంజి కృష్ణయ్య, మిర్యాల ప్రకాష్, వలకీర్తి రమేష్, జెల్లా సత్తయ్య, రాపోలు లక్ష్మయ్య, గంజి అంజయ్య, మిర్యాల సత్యనారాయణ, తడక మురళి, గంజి గోవర్ధన్, గంజి యాదగిరి, మిరియాల గోవర్ధన్, గుర్రం బిక్షపతి, కస్తూరి కృష్ణమోహన్, మిరియాల గోపాల్, రచ్చ దామోదర్, సంగిశెట్టి మనోహర్, పిల్లలమర్రి కృష్ణ, సంగిశెట్టి పురుషోత్తం, తాటి సాయి వర్ధన్, సంగిశెట్టి సదానందం, గంజి సత్యనారాయణ, బడుగు శివ, మిరియాల వెంకటేశం, గంజి తులసి, మిరియాల ఆంజనేయులు, సంగిశెట్టి నరసింహ, గండూరి శ్రీనివాస్, సూరేపల్లి సత్యనారాయణ, గంజి గోపాల్, గండూరి రమేష్, వనం దశరథ, మిరియాల అశోక్, పున్న వెంకటేశం, గుజ్జరి యాదగిరి, ఈపూరి ఉపేందర్, తడక కృష్ణ, గుజ్జరి వెంకటేశం, గంజి రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

**-రేపటి నాయకులే నేటి యూత్ కాంగ్రెస్ నాయకులు**

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్**

**-ఘనంగా యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

*కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త*



సేవ, త్యాగం, సమానత్వం, యూత్ కాంగ్రెస్ మార్గదర్శక సూత్రాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ అన్నారు. శనివారం యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ జెండాను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి యూత్ కాంగ్రెస్ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ మాట్లాడుతూ..యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి యూత్ కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా జరుపుకున్నామన్నారు. దేశానికి సేవ చేయాలనే సంకల్పం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే దృఢ నిశ్చయం, యువతలో జవాబుదారితనం, యూత్ కాంగ్రెస్ అనేది కేవలం రాజకీయ వేదికనే కాదు ఇది దేశ సేవ కోసం యువతకి లభించిన గొప్ప అవకాశం అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సామాజిక న్యాయం కోసం పోరాడుతూ, అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడదామన్నారు. దేశ సమగ్రతకు అభివృద్ధికి కృషి చేయాలని, యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. మన నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబుల మార్గదర్శకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని, సమాజానికి దేశానికి సేవ చేస్తూ యూత్ కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కామిడి వెంకట్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, పసుల మొగిలి, జాడీ రమేష్, అజ్మీర శ్రీకాంత్ నాయక్, రఘునందన్, సుందిళ్ళ ప్రభుదాస్, కుమ్మరి రమేష్, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## డిఏఓ గుండెపోటుతో హఠాణ్మరణం

**-సంతాపంగా ఫర్టిలైజర్ దుకాణాల బంద్**

*కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త*



శుక్రవారం రాత్రి 11గంటల సమయంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ గుండెపోటుతో హఠాణ్మరణం పొందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ పాటించారు. అదేవిధంగా యూనియన్ నాయకులు వారి అంత్యక్రియల్లో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కటకం అశోక్, కాటారం మండల అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్, భూపాలపల్లి మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నలిగేటి సతీష్, కార్యానిర్వాహక కార్యదర్శి ఒల్లాల రాంబాబు తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

*మహాముత్తారం, ఆగష్టు 9, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలోని యామనపల్లి గ్రామములో శనివారం ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను నాయకపోడ్ మండల అధ్యక్షులు రాంనేని వెంకట్రాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమురం భీమ్ కు పాలాభి షేకం చేసి పూలమాల వేశారు. జై ఆదివాసీ అని నినాదాలు చేశారు. అనంతరం వెంకట్రాజం మాట్లాడుతూ.. జల్ జంగల్ జమీన్ భూమి భుక్తి విముక్తి నినాదంతో నిజాం పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు కొమురం భీమ్ అని అయన అన్నారు. అడవి సంపద పై ఆదివాసీలకు ఉన్న హక్కులను కాపాడటానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. నిజాం పాలకులను గడ గడ లాడించిన వీరుడు అని అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, నాయకపోడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచందర్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పిల్లి నాగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ వంశీ రాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షులు గద్దం రాజబాబు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపాక రాజేంద్ర ప్రసాద్, రవి, ఆదివాసీ నాయకపోడ్ నాయకులు కండెల లచ్చయ్య, మేకల మహేందర్, రాంనేని సుధాకర్, పిట్టల సమ్మయ్య, నాగిడి మహేష్, రియన్స్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి

*మహాదేవపూర్, ఆగష్టు 9, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం బొమ్మాపూర్ అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే ఎస్ఐ, తన సిబ్బందితో యుక్తంగా బొమ్మాపూర్ అటవీ ప్రాంతంలో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించినట్లు తెలిపారు. పోలీసులను చూసి పారిపోతుండగా వారిలో ఐదుగురు వ్యక్తులను పట్టుకొని వారి దగ్గర నుండి రూ.20,020/, 7 బైక్ లు, పేక ముక్కలు, 3 మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## గంగారం లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం

*గంగారం ఆగస్ట్ 09(ప్రభాతవార్త*



గంగారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు చుంచ శ్రీనివాస్,తుడుందెబ్బ మండల అధ్యక్షులు పెనక వెంకన్న తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి భూర్క యాదగిరి, ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ముడిగ రామచందర్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంస్కృతి, సంప్రదాయాలు , ఆదిమ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది అని ఆదివాసీని రక్షి చే ప్రయత్నం లో భాగంగా ఐక్యరాజ్యసమితి 1994 ఆగష్టు 09ని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించింది.ఆనాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక యస్ ఐ రవికుమార్,ఇర్ప అనంతరావు ఆదివాసీ ఉద్యోగులు మొల్కం లక్ష్మీ న్నర్సు,చుంచ మహేందర్,చుంచ నాగేశ్వరరావు,కొర్స ఆదినారాయణ, తుడుందెబ్బ నాయకులు వెంకటరత్నం, ఈసం శ్యామ్, కల్తీ రమేష్,యాప అశోక్, ఈసం సురేష్ యం.ఆర్ పియస్ నాయకులు మెంతిని సురేష్,గౌడ సంఘం నాయకులు తాళ్ళ మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## గంగారం మండలంలో రాఖీ పౌర్ణమి సంబరాలు

*గంగారం ఆగస్ట్ 09 (ప్రభాతవార్త*



గంగారం మండలం లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను అంనందంగా జరుపుకున్నారు అన్నా చెల్లెల్లు,అక్క తమ్ముళ్ల ఆత్మీయ బంధానికి గుర్తుగా జరుపుకునే రాఖీ పండుగ రోజు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం నుండే ఆడపడుచులు తమ సోదరుల వద్దకు తరలివెళ్లడం కనిపించింది తమా అక్కలు చెల్లెల్లు చేత రాఖీలు కట్టించుకున్న సోదరులు వారి ఆశీర్వాదం తీసుకున్నారు సామూహికంగా పండుగ సంబరాలు జరుపుకున్నారు

## ఎస్సీసెల్ అధ్యక్షునికి రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్‌పర్సన్

*కాళేశ్వరం, ఆగష్టు 9, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకారి రాజబాబుకి రాఖీ శుభాకాంక్షలను కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య తెలియజేశారు. శనివారం మండలకేంద్రంలో మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు "లేతకారి రాజబాబు"కి రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి లేతకారి రాజబాబుకి కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా "పంతకాని తిరుమల-సమ్మయ్య" రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న రెడ్డి పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు

*కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులకు, యువజన నాయకులకు కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డిలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పోలీసు ఉద్యోగులకు, బస్ డ్రైవర్లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు మిఠాయిలు తినిపించి పండగను ఘనంగా జరుపుకున్నారు.






# రెడ్డిగాండ్ల కులానికి న్యాయం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకొండి

**-గాండ్ల(రెడ్డిగాండ్ల) కుల సమావేశంలో చల్ల నారాయణ రెడ్డి డిమాండ్**



కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త

రెడ్డిగాండ్ల కులానికి న్యాయం చేసి మంత్రి శ్రీధర్‌బాబు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని చల్ల నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గాండ్ల(రెడ్డిగాండ్ల) కులస్థులు కాటారం మండలకేంద్రంలో సమావేశమై పత్రిక ప్రకటనల విడుదల చేశారు. ఈసందర్భంగా కుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుల ప్రతినిధి చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ..1974సంవత్సరం అంతకు పూర్వం నుండి కూడా మా కులస్థులు మంథని తాసీల్దార్, వమదేవపూర్ తాసీల్దార్ కార్యాలయాల నుండి గాండ్ల బీసీ(బి), సీరియల్ నెంబర్ 6 కుల సర్టిఫికెట్లు పొందడం జరిగిందన్నారు. దీని ద్వారా మా కులస్థులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఇతర రంగాలలో అనేక ప్రయోజనాలు పొంది ఉన్నారన్నారు. మా కులం నుండి బీసీ రిజర్వేషన్‌లో ధన్వాడ నుండి సర్పంచ్‌గా చల్ల నారాయణ, ఎంపీపీగా బొమ్మన జగన్మోహన్ రెడ్డి, చల్ల సుజాత, అయిత ప్రకాష్ రెడ్డి, జడ్పీటీసీగా చల్ల నారాయణ, చల్ల తిరుపతయ్య, సర్పంచ్‌లుగా బండం ఎల్లారెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, చినాల బ్రహ్మారెడ్డి, తెప్పెల దేవేందర్ రెడ్డి, రాజవ్వ తదితరులు ఎన్నికలలో పోటీచేసి గెలుపొందినట్లు తెలిపారు. రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో గాండ్ల(రెడ్డిగాండ్ల) కులస్థులందరూ 500మంది వరకు హైదరాబాదుకు వెళ్లి ముఖ్యమంత్రి రోషయ్యను కలువగా రెడ్డిగాండ్ల వారు గాండ్ల కులస్థులేనని వారికి బిసి సర్టిఫికెట్‌లు జారీ చేయవలసిందిగా కలెక్టర్‌లకు బీసీ వేల్ఫేర్ నుండి ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా మళ్లీ బీసీ సర్టిఫికెట్లు ముఖ్యమంత్రి ప్పించినట్లు తెలిపారు. మళ్లీ శ్రీధర్‌బాబు వేరేకులం వారితో అభ్యంతరం చేయించి ఆ సర్టిఫికెట్‌లు ఇవ్వకుండ ఆపడం జరిగిందన్నారు. శ్రీధర్‌బాబుకు, శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావుకు ప్రతి ఎన్నికల్లో గాండ్ల కులం నుండి 75శాతం మంది ఓట్లు వేసి గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. మా కులస్థులందరూ ఐత ప్రకాష్ రెడ్డి ఛైర్మన్ అయిన సందర్భంగా జరిపిన కుల సన్మాన సభలో మీరు ముఖ్య అతిథిగా వచ్చి మా కులస్థులందరికీ బిసి సర్టిఫికెట్లు ఇప్పిస్తామని నిండు సభలో హామీ ఇచ్చారన్నారు. మహదేవపూర్‌లో స్కూల్ ఫంక్షన్‌కి వచ్చి అక్కడ కూడా మాట ఇచ్చినట్లు తెలిపారు. మాట ఇచ్చి ఎనిమిది నెలలు అవుతున్నదని, ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వంలో సెకండ్ పొజిషన్‌లో ఉండి కూడా మాకుల సమస్యపై ఎందుకు స్పందించడం లేదన్నారు. మీరు తలచుకుంటే బీసీ కమీషన్‌కు చెప్పి పని చేయించవచ్చన్నారు. ఇప్పటికే విద్యార్థులు చాలా భవిష్యత్తును కోల్పోతున్నారని, విద్యాలయాల్లో సీట్లు రాక చాలా నిరుపేదలు చదవలేకపోతున్నారన్నారు. గాండ్ల(రెడ్డి గాండ్ల) కులస్థులకు బీసీ సర్టిఫికెట్లు ఇప్పించి రుణం తీర్చుకుంటావో..లేదా దోషిగా నిలబడతావో...మీరే తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బొమ్మన భాస్కర్ రెడ్డి, వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, సూరం మహేష్, చీర్ల తిరుపతి రెడ్డి, గండు మల్లారెడ్డి, కంకణాల మల్లారెడ్డి, చీర్ల అశోక్ రెడ్డి, పోటు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజల వికాస్ బోర్లు మంజూరు చేయాలి

**-ఆదివాసి జెండా ఎగురువేసిన నాయకులు**

కాళేశ్వరం, ఆగష్టు 9, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం అన్నారంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరంభీం కాలనీలో ఆదివాసీ నాయకులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. ఆదివాసి జెండా ఎగుర వేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో ఆదివాసిలపై జరుగుతున్న అక్రమ దాడులను వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో పోడు చేసుకున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని వారు కోరారు. గిరిజల వికాస్ పథకం కింద సాగునీటి బోర్లు తక్షణమే మంజూరు చేయాలని ఐటీడీఏ పిఓ చిత్రామిశ్రాను కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మడే కుమార్, సమ్మయ్య, మంచినీళ్ల దుర్గయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ హింసను నివారించేందుకు మద్ధతుగా నిలబడాలి

**- ప్రజాఫంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత**

**-ప్రజాఫంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు**

కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలితశనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినెపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత మాట్లాడుతూ..సామ్రాజ్యవాదులకు, బహుళ జాతి కంపనీలకు, కార్పొరేట్ సంస్థలకు, మధ్యభారతంలో అపారమైన ఖనిజ సంపదను దోచిపెట్టడం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడవిలో ఉన్న ఆదివాసులను అంతం చేస్తూ హింస నిర్బంధం కొనసాగిస్తున్నదన్నారు. బస్తర్ ప్రాంతంతో 250 పోలీస్ క్యాంపులను ఏర్పాటుచేసి 8లక్షల పారా మిలటరీ పోలీసు బలగాలు నిత్యం కుంబింగ్‌లతో బూటకపు ఎన్‌కౌంటర్ల ద్వారా ఆదివాసులను చంపి వేస్తున్నారన్నారు. 2005లో సల్వాజుడుం, 2009లో ఆపరేషన్ గ్రీన్‌హంట్, 2015లో ఆపరేషన్ సమాధాన్, 24లో ఆపరేషన్ కాగార్ పేరుతో 6నెలల పసిపాప మండ్లి సోడి నుంచి 60 సంవత్సరాల వృద్ధుల వరకు చంపివేస్తున్నారన్నారు. 13నెలల కాలంలోనే 600ఆదివాసి ప్రజలను ప్రభుత్వం చంపివేసిందన్నారు. మానవ హింసను నివారించుటకు అదివాసుల జీవించే హక్కుకోసం దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పౌరులు, మేధావులు, ప్రజాతంత్ర దేశ భక్తులు ఆదివాసులకు మద్దతుగా నిలబడాలని లలిత విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజు, జైనీ పోసక్క, గుంటని మైథిలీ, బాలాజీ, కమల, రమ, కోడీ గట్టమ్మ, పోలం లక్ష్మీ, స్వామి, కోమురక్క, దయం ఎర్రయ్య, వెంకటమ్మ, రాకేష్, రాజు, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఐటిడిఏను ఏర్పాటు చేయాలి

**-గిరిజన సంఘం**

**జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్**

కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.శనివారం కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9 సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి 1994లో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను అన్ని దేశాలలో జరుపుకోవాలని, ఆదివాసుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోహదపడాలని సూచించి 30సంవత్సరాలు గడుస్తున్నా ఆదివాసుల అభివృద్ధి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విపలమయ్యాయని వారన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలలో నాలుగు ఆదివాసి తెగలు విస్తరించి ఉన్నప్పటికీ వారి అభివృద్ధిని పట్టించుకోవడంలో ప్రభుత్వాలు, పాలకులు వివక్షత చూపుతున్నారని అన్నారు. జిల్లాలో ట్రైబల్ డెవలప్మెంట్ కార్యాలయం గానీ ఆఫీసర్ లేకపోవడం చూస్తేనే ఎంత ఆనిచివేత కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా 50శాతానికి పైగా ఆదివాసులు ఉన్న గ్రామాలనైన షెడ్యూల్ ఏరియాలో కలిపినప్పుడే ఆ గ్రామాల అభివృద్ధి చెందే అవకాశం ఉందని, అదేవిధంగా కనీసం మైదాన ప్రాంతంలో ఐటీడీఏను ఏర్పాటు చేసినప్పుడే సంక్షేమ పథకాలు గాని విద్య ఉపాధి అవకాశాలు కానీ పొందే అవకాశం ఉంటుందని వారు అన్నారు. ఈ సమస్యలను వెంటనే ప్రభుత్వం పట్టించుకోని పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు రామినేని సురేందర్, ఆదివాసీ నాయకులు పోలం సతీష్, శ్రీశైలం, పోలం రాజ్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, తోట పవన్, జిల్లా ఉపాధ్యక్షులు అత్కూరి శ్రీధర్, పోలం విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ నిర్మాణంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర

**-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్**

**-ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు**

పలిమెల, ఆగష్టు 9, ప్రభాతవార్త

పలిమెల మండలంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఉదయం యూత్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దేశభక్తి గీతాలు పాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు.అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ..యూత్ కాంగ్రెస్ స్థాపన యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య విలువలను నాటడమే లక్ష్యంగా ఏర్పాటయ్యిందని తెలిపారు. నేటి యువత సమాజ సమస్యలను అర్థం చేసుకొని, ప్రజల కోసం పోరాడుతూ, అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.కార్యక్రమంలో పలిమెల మండలంలోని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పతాకావిష్కరణ అనంతరం యువతకు ప్రేరణనిచ్చేలా సభలు, చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, సోదరభావం, సేవాస్ఫూర్తి వంటి విలువలను కాపాడుకోవాలనే సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్, బాడిషా సారయ్య, దందేర సురేష్, దాసరి రాజు, అలగం సత్యం, బౌత్ రామచంద్రం, లంగారి ఉపేందర్, త్రోరం శ్రీనివాస్, మోతె ఉమేష్, బౌత్ సమ్మయ్య, కుమ్మరి రమేష్, తదితరులు విజయవంతం చేశారు.



# నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్ డీఎస్పీ కృష్ణ కిషోర్

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 9*

నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆ ధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తొర్రూర్ డివిజన్ డీఎస్పీ కృష్ణ కిషోర్ తెలిపారు మండలంలోని చిన్ననాగారం గ్రామంలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్ననాగరం గ్రామంలో ఉదయం 5 గంటల నుండి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు గ్రామాల్లో యువత గంజాయి, మద్యం,గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు మైనర్లకు వాహనాలు



ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాద చేయవచ్చని యువత చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలు 22,ఆటో 1 సీజ్ చేసి పలువురితో పెండింగ్ చలాన్లు కట్టించినట్లు నాలుగు క్వింటాల నల్ల బెల్లం, నాలుగు వేల లీటర్ల బెల్లం పానకం, 20 లీటర్ల ఐడీ లిక్కర్, 20 వేల రూపాల ఐఎంఎఫ్ఎల్ లిక్కర్ సీజ్ చేసినట్లు తెలిపారు మత్తు పదార్ధాలు గంజాయి, పొగాకు, ఐడి లిక్కర్ వంటి మత్తు పదార్ధాలు వ్యక్తిగత ఆరోగ్యాన్ని కుటుంబ శాంతిని సమాజ శాంతిని దెబ్బతీస్తాయని వీటిని వాడే వారి పై విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మంచి పనులకు మాత్రమే పోలీస్ లు గ్రామాల్లోకి వచ్చే విధంగా ప్రవర్తించాలని గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దానికి ప్రజలు సహకరించాలని కోరారు చివరగా పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడు కృషి చేస్తుందని ప్రజలు కూడా చట్టాలను పాటించి నేర రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్, నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్సై రాజు, నరసింహులపేట ఎస్సై సురేష్, పెద్ద వంగర ఎస్సై క్రాంతి కుమార్, వారి పోలీస్ స్టేషన్లో సిబ్బందితోపాటు తొర్రూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరు వార్త

## తమ్ముడు విగ్రహానికి రాఖీ కట్టిన అక్క

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 9*



రక్షాబంధన్.. సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బాంధవ్యం కలకాలం నిలవాలని జరుపుకునే పండుగ. అన్నకు చెల్లి అండగా, చెల్లికి అన్న తోడుగా జీవితాంతం ఉంటామని భరోసా ఇచ్చే పండుగ అలాంటి రక్షాబంధన్ రోజు తోడబుట్టిన తమ్ముడు లేకపోవడంతో తమ్ముడు విగ్రహానికి రాఖీ కట్టి తమ మధ్య ఉన్న అనుబంధాన్ని నిరూపించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది వివరాలలోకి వెళితే మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుగులోతు లక్ష్మణ్ నాయక్ రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గత సంవత్సరం లక్ష్మణ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు శనివారం రోజు రక్షాబంధన్ సందర్భంగా సోదరుడి విగ్రహానికి అక్క రాఖీ కట్టి తమ బంధానికి అవధులు లేవని నిరూపించారు అన్నా చెల్లెళ్ళు , అక్కా తమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగనే రాఖీ పండుగ అనడానికి చక్కనైన నిరూపణ అని పలువురు గుర్తు చేసుకున్నారు

## ట్రాన్స్ఫారం కాలి వారమైనా బిగించేది ఎప్పుడో

*ఇనుగుర్తి,ఆగస్టు 9,ప్రభాత వార్త*



విద్యుత్ ట్రాన్స్ఫారం వారం రోజుల క్రితం కాలిపోగా విద్యుత్ సిబ్బంది రిపేరుకు తీసుకువెళ్లి ఇంతవరకు బిగించక ప్రజలు ఇబ్బంది పడుతున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోగా నాలుగు రోజుల క్రితం విద్యుత్ అధికారులు దానిని రిపేర్ కు తీసుకువెళ్లి ఇంతవరకు బిగించలేదని గ్రామానికి చెందిన రైతు చిర్రగోని కిరణ్ తెలిపారు రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు గ్రామానికి నీటి సరఫరా చేసే విద్యుత్ ట్రాన్స్ఫారం కూడా అదే కావడంతో తాత్కాలికంగా ఆ నల్లాల బావి మోటార్ కనెక్షన్ మరో ట్రాన్స్ఫారంకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా ట్రాన్స్ఫార్మర్ బిగించాలని గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

## రైతు బీమాకు ధరఖాస్తులు ఆహ్వానం

*నెల్లికుదురు/ఇనుగుర్తి,ఆగష్టు 9, ప్రభాతవార్త*

భూభారతి పోర్టల్‌ద్వార కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు బీమాకు ధరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం ఆహ్వానిస్తున్నట్లు నెల్లికుదురు ఎంఏఓ యాస్మీన్,ఇనుగుర్తి ఎంఏఓ భూక్య మహేందర్‌లు వేర్వేరుగా అయా మండలాల్లో తెలిపారు.శనివారం వారు అయా మండలాల్లో విలేకరులతో మాట్లాడుతూ....భూభారతి పోర్టల్‌ద్వార కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు,5 జూన్ 2025 రెవిన్యు చట్టం,అర్ఓఅర్ పట్టా వచ్చిన 18 నుండి 59 సంవత్సరాలున్న నూతన రైతులు మాత్రమే రైతు భీమాకు ఆగష్టు 12వరకు ధరఖాస్తు చేసుకోవాలని,గతంలో రైతు బీమా ఉన్న పాత రైతులకు ఇది అవసరం లేదని సూచించారు.ధరఖాస్తు వెంట అప్లికేషన్ ఫారం,రైతు పట్టాపాసు బుక్కు,రైతు అదార్ కార్డు,నామిని అదార్‌కార్డుల జిరాక్సులను జతచేసి సంబందిత ఏఈఓలకు అందచేయాలన్నారు.

## కేజీబివి బాలికల పారశాలలో రక్షాబంధన్ వేడుకలు

*బయ్యారం,ఆగస్టు9,ప్రభాతవార్త:*



రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని కేజీబివి పాఠశాలలో బాలికలతో రాఖీ పండుగ నిర్వహించుకునేందుకు ఎస్సై తిరుపతిని ఆహ్వానించగా ఎస్సై హాస్టల్‌కు చేరుకొని బాలికలతో రాఖీలు కట్టించుకొని శుభాకాంక్షలు తెలిపారు. బాలికల, మహిళల రక్షణకై పోలీసులు తోబుట్టువుల్లా పనిచేయాలని, తమ ఆపద సమయంలో త్వరగా స్పందించి మమ్మల్ని రక్షించి న్యాయం చేయాలని ఎస్సైని కోరారు. ఒ అన్నలా, సొదరుడిలా ఆదుకోవాలని ఎస్సైని విద్యార్థినీలు కోరారు. స్పెషల్ ఆఫీసర్, సీఆర్టి, పీజీ సిఆర్టి, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం

*గార్ల,ఆగస్టు9,ప్రభాతవార్త:*



మండలంలోని మర్రిగూడెం తండా, ముత్తితండాల్లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బానోత్ చంద్యానాయక్ గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ మాట్లాడుతూ 1994లో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రతి యెడాది ఆగస్టు తొమ్మిదిన ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఇది కేవలం జ్ఞాపక దినం కాదని మన హక్కులు, భూములు, అడవులు, సంస్కృతి, భాష, ఆచారాలను కాపాడుకునే సంకల్ప దినోత్సవం అన్నారు. గిరిజనుల భూములు, అడవులు పెట్టుబడి దారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాధం ఉందని సాంప్రదాయ జీవన విధానాన్ని, ప్రకృతి ఆరాధనను, భవిష్యత్ తరాల స్వేచ్ఛను కాపాడడం మనందరి బాద్యత అన్నారు. కొమురంభీం, సేవాలాల్ మహరాజ్, ఠానునాయక్‌ల స్ఫూర్తితో గిరిజనుల హక్కుల కోసం కలసికట్టుగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. వీరన్న, రవి, రూప్‌సింగ్, బుజ్జి, సక్కి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలో రాఖీపౌర్ణమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన రాఖీ దుఖాణాలు మహిళలతో కిక్కిరిసాయి. మహిళలు ఉదయాన్నే తలస్నానాలు ఆచరించి తమ సొదరులకు రాఖీలు కట్టి స్వీట్లను తినిపించారు. వారు నిండునూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవెనలు అందించారు. సొదరులు తమ రాఖిలు కట్టిన తమ సొదరిమణులకు నూతన వస్త్రాలు అందించారు. రాఖీ పర్వదినాన రైల్వేస్టేషన్, బస్టాండ్‌లతో పాటు స్వీట్ల దుకాణాలు మహిళలతో రద్దీ వాతావరణం నెలకొంది. మధ్యాహ్నా సమయంలో వర్షం కురువడంతో మహిళలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ ప్రయాణాన్ని కొనసాగించి రాఖీలు కట్టడానికి పుట్టినింటికి వెళ్లారు.

**-వర్షాభావంతో కొంతమేర నష్టం:**

రాఖీ పౌర్ణమి సందర్భంగా మధ్యాహ్నా సమయంలో వర్షం కురువడంతో రాఖీ దుకాణాదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. స్టాండ్‌లపై ఏర్పాటు చేసుకున్న రాఖీలు ఒక్కసారిగా వర్ణం కురువడంతో మొత్త తడిసి ముద్ద అయ్యాయి. దీంతో రాఖీ దుకాణాదారులు తమకు కొంతమేర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము దుకాణాలు నడుపుకోవడానికి ప్రత్యేకంగా వారం రోజుల నుండి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా రాఖీపౌర్ణమి వేడుకలు

*గార్ల,ఆగస్టు9,ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్నా,చెల్లెళ్ల, అక్క తమ్ముళ్ల అనురాగ బంధాలు రక్త సంబంధంతో పాటు ఆత్మీయ అనుబంధం గల అక్కాచెల్లెలు, తమ సహోదరులకు వారి హృదయాల్లో ఉన్న ప్రేమకు గుర్తుగా జీవితకాలం ధైర్యాన్ని, సంతోషాలను అందించి తోడుగా ఉండాలని రాఖీపట్టిలను కట్టి అనుబంధాలను రెట్టింపు చేసేలా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. నడుస్తున్న కంప్యూటర్ జనరేషన్‌లో తీరికలేక దూరమవుతున్న తొబుట్టు సంబందాలు రాఖీపట్టీలతో తీరక చేసుకోవడంతో దగ్గరవుతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటా ఆడపడుచులు పట్టింటి సందడితో గ్రామాలు కళకళలాడాయి. ఆయా పార్టీల ప్రతినిదులు, మాజీలు మండల ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిరుత్సాహంగా జరిపిన ప్రభుత్వ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలి

**నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయక పోడ్.**

**గోవిందరావుపేట. ప్రభాతవార్త.** ప్రపంచ ఆదివాసిదినోత్సవాన్ని శనివారంపసర చౌరస్తాలో, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గొంది కిరణ్, అధ్యక్షతన ఆదివాసి నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయక పోడ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ములుగు జిల్లా కమిటీ సభ్యులు చింత కృష్ణ ఆదివాసి, కొమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి, జెండాను ఆవిష్కరించారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపసర సబ్ ఇన్స్పెక్టర్ అచ్చు కమలాకర్ కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు దబ్బా సుధాకర్ నాయకపోడ్ మాట్లాడుతూ, ప్రపంచమే ఆదివాసి అస్తిత్వం వైపు ఆలోచిస్తున్న నేటి రోజుల్లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా నేటి దినమును గుర్తించిన సందర్భంలో కూడా



పెద్యాలు 5వ భూభాగంలో, పేసా విస్తరణ పరిధిలో కూడా ప్రభుత్వ అధికారులు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరిపే విధానంలో, తూతూ మంత్రంగా జరపడం చాలా బాధా కరమని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజాస్వామ్య వాదులు, పరంపరగత జాతుల ప్రజా ఉద్యమ కారులతో కార్యక్రమానికి ముందుగానే ప్రభుత్వ ఆమోదిత కమిటీలను నిర్మాణం చేసి వారి నేతృత్వంలో ప్రతి గ్రామ పంచాయతీలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ , కొమురం భీం చిత్ర పటాలతో విగ్రహాల దగ్గర ఘనంగా నిర్వహించాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా జాతీయ నేత, దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసి. పసర మాజీ సర్పంచులు ముద్దబోయిన రాము,పాయం నారాయణ, గొంది రామచందర్, ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అన్నబోయిన కేశవరావు, ఎరుకల హక్కుల పోరాట సమితి ములుగు డివిజన్ నాయకులు కూరాకుల సమ్మయ్య, జగన్నాథం, ఎరుకుల సాంబయ్య, ఆదివాసి ఉద్యోగుల సంఘం ఫారెస్ట్ విభాగం నాయకులు ఎట్టి ఎల్లయ్య, ఆదివాసి సేన రాష్ట్ర అధ్యక్షులు మడే సాయిబాబు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,/మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ,తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి, ఇక జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమాత్యులారా...
# ఏజెన్సీ అభివృద్ధిపై పట్టింపేది...

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త.సురేందర్
రహదారుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఏది...
ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న ఐటీడీఏ పాలకమండలి..
అనారోగ్యం పాలైతే నేటికీ జోలే కడుతున్న గిరిజన గూడెలు...
లిఫ్ట్ ఇరిగేషన్ల పునరుద్దరణ పై పట్టింపేది...
తలాపునే గోదారున్నా... పొలాలన్నీ ఎడారులే...
సహజ వనరుల దోపిడికే ప్రభుత్వం పెద్దపీట...
కేంద్ర ప్రభుత్వ పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం మనుగడ...
రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లాలో రోజురోజుకి ధ్వంసం అవుతున్న రహదారులు,నత్తనడక నడుస్తున్న వంతెనల నిర్మాణ పనులపై ప్రభుత్వానికి,అధికారులకు చిత్తశుద్ధి లేదా అని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త.సురేందర్ ప్రశ్నించారు. నేడు ములుగు జిల్లా పర్యటనకు వస్తున్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక,అంకితభావంతో ముందుకు కదలాలన్నారు.హంగు ఆర్భాటాలతో అభివృద్ధి పనుల శిలాఫలకాలు ఆవిష్కరించడమే తప్ప అధికార పార్టీ జిల్లాకు చేసిందేమీ లేదన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా పార్టీ పేదలకు సన్న బియ్యం పంపిణీ, పేదలకు ఇండ్ల మంజూరు వంటి పథకాలకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సాయంతోనే రాష్ట్ర ప్రభుత్వం మనుగడ సాగిస్తుందన్నారు.

**అనారోగ్యం పాలైతే నేటికీ జోలే కడుతున్న గిరిజన గూడెలు...**

దొడ్ల మల్యాల మధ్య ఉన్న వంతెన 2022వ సంవత్సరంలో కూలిపోతే నేటి వరకు కూడా అక్కడి గిరిజనులకు రవాణా సౌకర్యం కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫల మైందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తోందని దుయ్యబట్టారు.జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని,కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పే నేతలు,జిల్లాలో రోజురోజుకి అధ్వానంగా తయారవుతున్న రహదారులు,వంతెనల పరిస్థితి పై ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు.నేటికీ ఈ ఆదివాసి గూడాలలో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే, అనారోగ్య బాధితులను జోలెలో మోయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. దొడ్ల మల్యాల ప్రాంతంలో ఉన్న గిరిజన ప్రజలు అనారోగ్యం పాలైతే ప్రాణాల అరచేత పట్టుకుని వాగు దాటిన సందర్భాలు ప్రభుత్వ పనితీరుకి నిదర్శనమన్నారు.

**ఉత్సవ విగ్రహాలను తలపిస్తున్న ఐటీడీఏ పాలకమండలి..**

ములుగు జిల్లా నడిబొడ్డున ఐటీడీఏ ఉన్న గిరిజన ప్రాంతాల సమస్యలను పరిష్కరించడంలో ఐటిడిఎ అధికారి యంత్రాంగం విఫల మైందన్నారు. కనీస సౌకర్యాలు లేక కొట్టుమిట్టాడుతున్న గిరిజనులకు బతుకుపై భరోసా కల్పించడంలో ఐటీడీఏ పాలకమండలి ఉత్సవ విగ్రహాలను తలపిస్తుంద న్నారు. విద్యా ఉపాధికి దూరమైన ఎందరో గిరిజన యువతి, యువకులకి బతుకుపై భరోసా కల్పించడంలో ఐటీడీఏ అధికార యంత్రాంగం చిత్తశుద్ధి చూపలేదన్నారు. ఐటీడీఏలో కొందరు అధికారులు తమ స్వార్థం కోసం బినామీలను ఏర్పాటు చేసుకొని ఆదివాసీల అభివృద్ధి నిధులను బొక్కుతున్నారన్నారు.

**టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాల బాటనే నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**

అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న వాజేడు చర్ల ప్రధాన రహదారి పై యాకన్నగూడెం గ్రామ సరిహద్దుల్లో ఉన్న రాళ్లవాగు వంతెన ధ్వంసమై నెలలు గడిచినా...ఆ వంతెన వేగవంతంగా పునర్నిర్మాణం చేసి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంలో అధికారులు, పభుత్వం వైఫల్యం చెందారన్నారు. అత్యధిక లాభాలు ఆర్జిస్తున్న ఆర్టీసీ సేవలు వాజేడు వెంకటాపురం ప్రాంతాల మొహం చాటేసిన ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా... కనీసం ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేకి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రాలేదన్నారు.సహజవనరుల దోపిడీకి వత్తాసు పలుకుతున్నారన్నారు.

**లిఫ్ట్ ఇరిగేషన్ల పునరుద్దరణ పై పట్టింపేది...**

ములుగు జిల్లా తలాపునే గోదారున్నా... పొలాలన్నీ ఎడారులేనన్నారు.సమ్మక్క సాగరం ఆయకట్టు పరిధిలో చుక్కనీరు కూడా జిల్లా ప్రజల పొలాలు తడపడం లేదన్నారు.మంగపేట మండలంలోని బ్రాహ్మణపల్లి, తాడువాయి మండలం లోని నార్లాపూర్ గ్రామాలలో ఉన్న చిన్న నీటిపారుదల ఎత్తిపోతల పథకాలు పునరుద్దరణను ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు.ఈ ప్రభుత్వానికి ఇక్కడి నీటి వనరులను,ఖనిజాలను తరలించి సొమ్ము చేసుకోవడం తప్ప, ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడడం లేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే తప్ప ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందవని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త.సురేందర్ అన్నారు.

# నేడు జిల్లాకి డిప్యూటీ సిఎం రాక...

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** : ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం,సమ్మక్క సాగర్ ఆనకట్టను, దేవాదుల పంపు హౌస్ ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు.భట్టివిక్రమార్క,రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్లుభవనల శాఖ మంత్రి కోమటిరెడ్డి.వెంకట్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సాగర్ బ్యారేజ్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన పంపింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో పరిశీ లించనున్నారు. అనంతరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితిపై ఇంజనీర్లతో మంత్రులు సమీక్షను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏటూరునాగారం వార్త

## వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగష్టు 9:**



వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు మండల కేంద్రం లోని ఎస్టి గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాల మరియు జూనియర్ ఇంటర్ గురుకుల బాలికల కళాశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రముక్ , చౌలం సాయిబాబు, అఖిలభారత ఆదివాసి వికాస్ పరిషత్ కోఆర్డినేటర్ చౌలం రాహుల్ కేశవ్, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 188990 సం.లో చదువుకున్న పూర్వ విద్యార్థుల స్నేహితుడు బొజ్జ అరుణాకర్ ఇటీవలే మరణించగా విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిత్రుత్వం అనేది కేవలం చదువు కాలంలో మాత్రమే కాకుండా జీవితాంతం మన హృదయాలను కలిపే బంధమని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ మిత్రులు, బంధువులు, పొరుగు వారుఅడుగడుగునా అవసరంలో ఉన్నప్పుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోశాల వీరమల్లు, సయ్యద్ వలీపాషా, రెడ్డి రవీందర్, కొంపెల్లి రాజేందర్ రెడ్డి, దగ్గు ప్రభాకర్ రావు, రామ్, శివారెడ్డి, చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆడెపు కవిత, కుమార్, మహేంద్ర చారి, పల్నాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవం

**ప్రభాత వార్త వాజేడు**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆదివాసి సంఘాలు అను బంధ ఉద్యోగ సంఘాలు పాల్గొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి కొమరం భీమ్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసిలంతా ఏకతాటిపై ఉండి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు దబకట్ల లక్ష్మయ్య, బోదెబోయిన కృష్ణ, బోదెబోయిన సురేష్, ఎట్టి విద్యాసాగర్, చింతామోహన్, ఎట్టి రాం భూపతి, తల్లడి నాని బాబు, గౌరబోయిన శ్రీకాంత్,సొగలం సరబాబు పాల్గొన్నారు



# జై ఆదివాసీ నినాదాలతో హోరేత్తిన మన్యం

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు
సహజ వనరుల పైన సర్వ హక్కులు మాకేనన్న గిరిజనం..
హక్కుల అమలు కోసం దిక్కులు పిక్కటిల్లెలా నినాదాలు..
ఆదివాసీ చట్టాలు అమలు చేయకపోతే స్వయం పాలన ప్రకటించుకుంటాం..
ఆదివాసిలు విద్య,వైద్యం,ఉపాధిలకు నోచుకోవడం లేదని ఆవేదన.
ఖనిజాల కోసమే ఆదివాసీల పైన దాడులు
ఆదివాసీల పైన రాజ్య హింస పెరుగుతోందని ఆవేదన..
ఆదివాసీల పైన ప్యూడలిజం,పాసిజం పెరుగుతోందని కన్నెర్ర..
గూడెల నుండీ వేలాదిగా తరలి వచ్చిన ఆదివాసీలు..
సహజ వనరులను కొల్లగోడితే ఊరుకునేది లేదన్న ఆదివాసీలు..
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల తమ వైఖరి మార్చు కోవాలన్న ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ..





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,** శరవేగంగా అంతరించి పోతున్న మూలవాసుల పట్ల ఐక్య రాజ్య సమితి ఆందోళన చెందిదని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. ఆదివాసీ జాక్ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో బోడెబోయిన జయరాం అధ్యక్షతన ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల తిరుపతి రావు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆదివాసీ జెండా ఆవిష్కరణ చేశారు. కొమరం భీమ్ దాదకు పూలమాలలు వేశారు. అనంతరం సిఐ ముత్యం రమేష్ ఆదివాసీలకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసులు ప్రకృతి ఆరాధకులు అని కొనియాడారు. ఆదివాసీ నాయకులు ఉయిక శంకర్, కొర్స నర్సింహా మూర్తి, వాసం నాగరాజు, పూనెం రాంచదర్, సిద్దబోయిన సర్వేశ్వర్ రావు, పూనెం ప్రతాప్, పూనెం సాయి, చింత సమ్మయ్య, చింత సర్వేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన దమనకాండ కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ పెట్టి ఆదివాసీల పైన మారణకాండ కొనసాగిస్తున్నారని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు.ఆదివాసీలు తరాలుగా కాపాడిన సహజ సంపదను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోళ్లగొడుతున్నాయని ఆదివాసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సహజ సంపద పైన సర్వ హక్కులు ఆదివాసీలకే ఉన్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెసా గ్రామ సభలను నిర్వీర్యం చేస్తున్నాయని తెలిపారు.ఇప్పటికే 2023గనుల్లో నుండి సహజ వనరులను తోడేస్తున్నారని అన్నారు. 70 శాతం బొగ్గు ఐదో షెడ్యూల్ ప్రాంతం నుండి వెళ్తు తోందని అన్నారు. ఆపరేషన్ కగార్ కాదని ఆపరేషన్ ఆదివాసీలు అని నాయకులు అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశాన్ని ఆర్ధికంగా ఆదుకునేది ఆదివాసీ సంపదే అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూల వాసుల పైన ముప్పేట దాడులు చేస్తున్నా న్యాయస్థానాలు, మేధావులు మోనం వహిస్తున్నారని విమర్శించారు.ఆదిమ తెగల్లో నిరక్షరాస్యత,నిరుద్యోగం శరవేగంగా పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.జిఒ నెంబర్ 3 తక్షణమే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసీ చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని,పాలకులు ఆదివాసీలను ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నా రన్నారు. కొమరం భీమ్ విగ్రహం నుండి ప్రధాన రహదారి పై వరకు భారీ ప్రదర్శన చేశారు. స్వయం పాలన ప్రకటించాలని నినాదాలు చేశారు. సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో ప్రదర్శన చేశారు. వలస గిరిజనేతరులు ఏజెన్సీ వదిలి పోవాలని నినాదాలు చేశారు. రెండు గంటల పాటు ప్రధాన రహదారి పైన వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి.నాయకులు పూనెం ప్రతాప్, పర్శిక సతీష్, సోమరాజు, రేగా గణేష్, తురస చంటి, యాసం రాజు, ఉపాధ్యాయులు పాయం నాగేశ్వరావు, ఎట్టి బాబురావు, బుజంగా రావు, పసుల సూర్యల నారాయణ, అందరావు, ప్రణవి, భవాని, అంగన్వాడీ ఉద్యోగులు,వేలాది మంది ఆదివాసీలు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కాల్వపల్లిలో మహిళాలు, ఉద్యోగుల సంఘయూత్, గ్రామస్తుల ఆధ్వర్యంలో కొమురం భీమ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి జెండా ఆవిష్కరించారు.అనంతరం షాదిఖానాలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న జరుపుకుంటారన్నారు. ఐక్యరాజ్యసమితి 1994 నుండి ఈ రోజుని ప్రపంచ ఆదివాసి దినోత్సవంగా జరుపుతుందన్నారు. దీని ప్రధాన ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీ ప్రజల హక్కులను కాపాడడం,సంస్కృతి, సాంప్రదాయాల గురించి వారికి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు.1982 ఆగస్టు 9న ఐక్యరాజ్య సమితి స్థానిక ప్రజల సమస్యలపై వర్కింగ్ గ్రూప్ యొక్క మొదటి సమావేశం జెనీవాలో జరిగిందని,ఈ సమావేశం తరువాత, స్థానిక ప్రజల హక్కులను, సంస్కృతిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. 1994లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభ ఆగస్టు 9ని ప్రపంచ ఆదివాసీల అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు.అప్పటి నుండి, ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల హక్కులను



కాపాడడం, వారి సంస్కృతిని చాటి చెప్పడం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఏజెన్సీ గ్రామాలలో అభివృద్ధి, విద్య,వైద్యం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి సిద్ధబోయిన.తేజమూర్తి, బడే.వేణుగోపాల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఆలం.లక్ష్మయ్య, కొమరంభీమ్ అధ్యక్షులు కొప్పుల.శ్యామ్,యూత్ అధ్యక్షులు సిద్ధబోయిన.శ్యామ్, కుడుముల.రాజు, శెంకరమ్మా, కొప్పుల. లక్ష్మి, నాగలక్ష్మి,యలం.రవి రంజిత్, నారాయణ, రాజిరెడ్డి, శేఖర్ ఆలం.శ్రీను పేసా,బడే.సతీష్, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా సెల్ఫీ ప్లెక్సీ ఏర్పాటు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో హర్ ఘర్ తిరంగా సెల్ఫీ ప్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పర్యాటకులు హర్ ఘర్ తిరంగా నినాదంతో సెల్ఫీ ఫోటోలు దిగేందుకు ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నెల 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఈ హర్ ఘర్ తిరంగా వేడుకలు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.




# ములుగు వార్త

## సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్లు పూర్తి.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం ములుగు మండలం ఇంచర్లలో ఆయిల్ పామ్ పరిశ్రమ శంకుస్థాపన పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణ పనులను శంకుస్థాపన చేయనున్నారని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళా మృతి

గోవిందరావుపేట ప్రభాతవార్త.

తాడ్వాయి మండలం కోడిశాల గ్రామానికి చెందిన మొగిలిపల్లికృష్ణ పద్మ దంపతులు శనివారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మ బంధువులకు రాఖీ కట్టి తిరుగు ప్రయాణంలో నాంపల్లి నీళ్ల ఒర్రె సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి అక్కడికక్కడే పద్మ మృతి చెందడం జరిగింది , భర్త కృష్ణ ఫిర్యాదు మేరకు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కథనం ప్రకారం పద్మకృష్ణ దంపతులు అంకంపల్లి బంధువుల ఇంటికి వెళ్లి, రాఖీ కట్టి వస్తున్న క్రమంలో, ద్విచక్ర వాహనం అదుపుతప్పి పద్మమృతి చెందినట్లు తెలిపారు, సంఘటన స్థలాన్ని పరిశీలించిపద్మ శవాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్ నాగారం ప్రభుత్వఆసుపత్రి పంపించినట్లు తెలిపారు, పద్మ భర్త కృష్ణకు స్వల్ప గాయాలైనట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# రాఖీ పండుగకు వరంగల్ రీజియన్ లో ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

**ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానం చేయండి**

**ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను**

*ఆగస్టు 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:రాఖీ పండుగకు ఆర్టిసి వరంగల్ రీజి యన్ భారీ ఏరా ్వటు చేసింది. శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు హ నుమకొండ నుండి ఉప్పల్ కు రెగ్యులర్గా తిరిగే 350 ట్రిప్ లతో పాటు అదనంగా 250 ట్రిప్పులలో ప్ర ్యాణికులు ప్రయా ణించారని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయ్ ాభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ( పయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాటు చేశామని అన్నారు. ఉప్పల్లో కూడా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ముఖ్యమైన అధికారులను, సూపర్వైజర్లను, అదనపు స్టాఫ్ ను, అదనపు బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. హానుమకొండ బస్టాండ్ లో 50 మంది ఉద్యోగులను అదనంగా ఏర్పాటు చేశామని, బస్టాండ్ లో యాక్సిడెంట్ జరగకుండా ఉండేందుకు బస్సులను వెనుకకు ముందుకు చెప్పే విధంగా బస్టాండ్ లో ప్రమాదాల నివారణ కోసం సిబ్బందిని అదనంగా నియమించామని అన్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రూట్లలో ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం సిబ్బందిని నియమించి అలర్ట్ చేశామని అన్నారు. మహిళా ప్రయాణికులు కూడా ఆర్టీసీకి సహకరించారని, మహాలక్షి ్మ పథకాన్ని ఈరోజు అనగా శనివారం అత్యధికంగా ఉపయోగించుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాఖి ప్రయాణికులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆది సోమవారాల్లో కూడా రాఖి ప్రయాణికుల కోసం భారీ ఏర్పాటు చేశామని వరంగల్ రీజియన్ లోని 9 డిపో లనుండి అదనంగా డిపో కి 50 బస్సులను, అదనపు సిబ్బందిని ఏర్పాటు చేశామని, కాబట్టి ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని అన్నారు. ప్రైవేట్ వాహనాలలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున సురక్షి త ంగా క్షేమంగా గమ్యస్థానం చేరేందుకు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ప్రయాణికులను రీజినల్ మేనేజర్ ప్రయాణికులను కోరారు. ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులను ఆదరించి ప్రయాణించిన ప్రయాణికులు అందరికీ రీజినల్ మేనేజర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆది సోమవారాల్లో కూడా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలని కోరారు. అలాగే ములుగు రూట్లో మల్లంపల్లి వద్ద బ్రిడ్జి కృంగిపోయినందున ఆ రూట్ లో ప్రయాణికుల సౌకర్యం కోసం బస్సులను శ్రీనగర్, రామచంద్రాపురం, పందికుంట మీదుగా ములుగు వెళ్ళేందుకు పోలీసు వారు సహకరించాలని కోరారు. పోలీసు వారు హనుమకొండ నుండి ములుగు వెళ్ళేందుకు వయా గూడెప్పాడు, పరకాల, రేగొండ, అబ్బాపురం, జాకారం మీదుగా ములుగు వెళ్లాలని అన్నారని కానీ ప్రయాణికుల సౌకర్యం దృష్టిలో ఉంచుకొని మల్లంపల్లి నుండి శ్రీనగర్, రామచంద్రాపురం, పందికుంట మీదుగా ములుగు వెళ్ళేందుకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. అలాగే మల్లంపల్లి బ్రిడ్జిపై ఎన్ డి ఆర్ ఎఫ్ సాకారంతో వెంటనే పాదచారులు నడిచేందుకు తాత్కాలిక బ్రిడ్జి వేయవచ్చని వారు అలా వేసినట్లయితే ప్రయాణికుల సౌకర్యం కోసం హనుమకొండ నుండి ములుగు వెళ్ళే ప్రయాణికులు తాత్కాలిక బ్రిడ్జి పై నడుచుకుంటూ అవతలకి వెళితే ములుగు రూట్ లో వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని అలాగే హనుమకొండ వచ్చే ప్రయాణికుల కోసం మల్లంపల్లి బ్రిడ్జి పై నడుచుకుంటూ ఇవతలకు వస్తే తిరిగి మల్లంపల్లి నుండి హనుమకొండ కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని అన్నారు. కాబట్టి ప్రయాణికుల సౌకర్యం కోసం ఎన్ డి ఆర్ ఎఫ్ వారు ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ డి ఆర్ ఎఫ్ ద్వారా తాత్కాలిక బ్రిడ్జి వేయాలని కోరారు.

## రాఖీ ప్రయాణికుల కొరకు డ్యూటీ చేసే సిబ్బంది కి భోజన ఏర్పాట్లు చేసిన రీజినల్ మేనేజర్

*ఆగస్టు 09 ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ చీ*



:రాఖీ ప్రయాణికులను గమ్యస్థానం చేర్చేందుకు వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రయాణ ఏర్పాట్ల కోసం డ్యూటీ చేసే సిబ్బంది కి ముఖ్యంగా డ్రైవర్లకు, కండక్టర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భోజన సౌకర్యం కల్పించామని రీజినల్ మేనేజర్ స్థానిక ప్రభాతవార్తకు



తెలియజేశారు. రీజియన్ లోని 9 డిపోలలో డ్యూటీ చేస్తున్న డ్రైవర్, కండక్టర్లకు, అలాగే రాఖీ పండుగ కోసం ప్రత్యేకంగా నియమించిన అదనపు సిబ్బంది కి, సెక్యూరిటీ సిబ్బందికి, మెకానిక్ సిబ్బందికి, సూపర్వైజర్లకు అందరికీ భోజన ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ భోజన ఏర్పాట్లు కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను తో పాటు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎమ్మెఫ్ లు అమల, చంద్రశేఖర్ లతోపాటు తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరం భీం విగ్రహనీకి కు ఘన నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*కొత్తగూడ ఆగస్టు 09 ప్రభాత వార్త*



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమరం భీం విగ్రహనీకి పూలమాల సమర్పించి ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి అని అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వజ్జ సారయ్య మాట్లాడుతూ ప్రపంచానీకి నాగరికత నేర్పిన ఆదివాసులు రానున్న రోజుల్లో మరింత ఐక్యంగా ఉంటూ హక్కులు సాధించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, డీసీసీ జిల్లా జనరల్ సెక్రటరీ బానోత్ రూపు సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, ఓబీసీ జిల్లా జనరల్ సెక్రటరీ వల్లెపు రంజిత్, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్, బ్లాక్ కార్యదర్శి కాయితోజు ఉపేంద్ర చారి, యూత్ మండల ఉపాధ్యక్షులు చొప్పరి కుమార్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, యాదగిరి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గంగారం లో ఘనంగా ఆదివాసీ దినోత్సవం


*గంగారం ఆగస్ట్ 09 ప్రభాతవార్త:*



అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి కైనా మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు చుంచ శ్రీనివాస్, తుడుందెబ్బ మండల అధ్యక్షులు పెనక వెంకన్న తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి భూర్క యాదగిరి, ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు ముడిగ రామచందర్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సంస్కృతి, సంప్రదాయాలు , ఆదిమ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది అని ఆదివాసీని రక్షి ంచే ప్రయత్నం లో భాగంగా ఐక్యరాజ్యసమితి 1994 ఆగష్టు 09ని ప్రపంచ ఆదివాసీ దినోత్సవంగా ప్రకటించింది. ఆనాటి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారుఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక యస్ ఐ రవికుమార్, ఇర్ప అనంతరావు ఆదివాసీ ఉద్యోగులు మొల్కం లక్షి ్మనర్సు, చుంచు మహేందర్, చుంచ నాగేశ్వరరావు, కొర్స ఆదినారాయణ, తుడుందెబ్బ నాయకులు వెంకటరత్నం, ఈసం శ్యామ్, కల్తీ రమేష్, యాప అశోక్, ఈసం సురేష్ యం. ఆర్ పియస్ నాయకులు మెంతిని సురేష్, గౌడ సంఘం నాయకులు తాళ్ళ మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణాష్ట జన్మాష్టమి వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలి

*కొత్తగూడ ఆగస్టు 09 ప్రభాతవార్త*



త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని , త్రైత సిద్ధాంతం ప్రబోధసేవాసమితి హిందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షులు కృష్ణవేణి పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో ఆగస్టు 16 న జరుగు ఊరేగింపు కు సంబంధించిన ఆహ్వాన పత్రికల ను సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ షనివారం ఆవిష్కరించారు. వేడుకలు ఎలాంటి సంఘటన జరగకుండా ఘనంగా సంతోషంగా చేసుకోమని సూచించారు. అనంతరం కొత్తగూడ జవహర్లాల్ నెహ్రూ యువజన సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ , ఇర్ప శ్రీకాంత్ , గోవిందపురం మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, వేంపెల్లి కృష్ణ , చందు లని ప్రత్యేక ఆహ్వానం పలకడం జరిగిందన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు సభ్యులు కృష్ణవేణి, వీరలక్షీ ్మ, రజిత శ్రీ , సాయి, సంతోష్, సుమలత, ఇందు, స్వరూప, రేఖ లు పాల్గొన్నారు.

## నేడు గూడూరులో బోనాల వేడుకలు

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

ప్రతి శ్రావణమాసంలో ఆనవాయితీగా నిర్వహించే ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలను ఆదివారం గూడూరులో కూడా ఘనంగా నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామపంచాయతి పరిధిలో మొత్తం నాలుగు చోట్ల ముత్యాలమ్మతల్లి ఆలయాలు ఉండగా ప్రతి సంవత్సరం ఈ నాలుగు ప్రాంతాల్లో అమ్మవారికి ఒకేరోజు బోనాలు సమర్పిస్తారు. కాగా ఈసారి వడ్డెరిగూడెంలో వచ్చే బుధవారం నిర్వహించేందుకు ఆ గూడెం వాసులు నిర్ణయించినట్లు తెలిసింది. ఇక గొల్లగూడెంలో గడచిన నాలుగు రోజుల్లోనే ఇద్దరు మహిళలు మృతి చెందడంతో ఆ ప్రాంత కుటుంబాల వారు బోనాల పండుగను వాయిదా వేసుకున్నారు. గూడూరు, చంద్రుగూడెం ప్రాంతాల్లో మాత్రమే దేవతలకు బోనాలు సమర్పించనున్నారు. కాగా స్థానిక మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్, మాజీ వార్డు సభ్యుడు కొమ్మాలునాయక్‌ల సహకారంతో ముత్యాలమ్మ ఆలయాలను బోనాల వేడుకలకు సిద్ధం చేసారు. లైటింగ్, డిజె సౌండ్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఆలయాలకు రంగులు వేయించి వేడుకకు సిద్ధం చేసారు. గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణాలను శుభ్రం చేయించి రహదారులపై ఉన్న గోతులను క్రషర్ డస్ట్‌తో చదును చేయించారు.

# న్యూ శాయంపేట పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తాం

## రూ, 90 లక్షల 50 వేల తో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*వరంగల్ బ్యూరో, 9 ఆగస్టు, ప్రభాత వార్త*



రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన న్యూ శాయంపేట పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తామని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో బోనాల పండుగ వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ న్యూ శాయంపేట డివిజన్లో పోచమ్మ తల్లి ఆలయం వద్ద స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు అభ్యర్థన మేరకు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రూ ,90 లక్షల 50 వేల రూపాయలుతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... న్యూ శాయంపేట గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగే పండుగని రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కుల మత భేదం లేకుండా ఒకేరోజు అందరూ కలిసి జరుపుకునే పోచమ్మ పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఇంకా డివిజన్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా సోదర భావంతో అందరూ కలిసిమెలసి ఉండాలని రాఖి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంకేశ్వర్ సురేందర్ ఉపాధ్యక్షులు గంద్రతి యాదగిరి సీనియర్ నాయకులు సత్తు రమేష్ పోచమ్మ తల్లి పూజారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యూత్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఆలయం అభివృద్ధికిఆర్థిక సహాయం

*భీమదేవరపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త:*



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్రఆలయ అభివృద్ధికి దాతలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం రోజున కొత్తకొండలోని వీరభద్ర ఆలయ అభివృద్ధి కోసం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన చీకట్ల రాజయ్య కుమారుడు డాక్టర్ సురేష్ తో పాటు కుటుంబ సభ్యులు వీరభద్రునికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం ఆలయ అభివృద్ధి కోసం 50, 116 రూపాయలు దేవాలయ సిబ్బందికి అందజేశారు. ఆలయ అభివృద్ధి కోసం దాతలు ఆర్థిక సహాయం చేస్తే ఆలయ శిలాఫలకం మీద దాతల పేర్లు లి ఖించబడుతుందని ఆలయ అర్చకులు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

*వరంగల్ బ్యూరో ,9 ఆగస్టు, ప్రభాత వార్త*




రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రైతులకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ 5 లక్షల రూపాయల రైతు బీమా చేయిస్తున్నదని రైతులు18 59 సంవత్సరములు (14081966 14082007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని, కొత్తగా పాస్ బుక్ 0507 2025 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ అర్హులని అన్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్నా రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద చేయించుకోవాలని అన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

# సోదర సోదరీమణుల ఆత్మీయ బంధాన్ని చాటే రక్షాబంధన్

## మండలములో జోరుగా రక్షాబంధన్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి*



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో రక్షాబంధన్ సోదర సోదరీమణుల సంతోషంగా జరుపుకున్నారు గ్రామాల్లో సంతోష వాతావరణము ఏర్పడినప్పటికీ రాఖి పండుగ రోజున వారి సోదరీమణుల దివ్నిపు లు. పలకరింపులు. కొత్త బట్టలు ధరించి రాఖీలు కట్టే స్నాప్రా దయాన్ని చటించారు స్థానిక కస్తూర్బా గాంధీ .గురుకుల పాఠశాల లో పోలీస్ స్టేషన్లో ఒకరినొకరు రాఖీలు కట్టించుకున్నా రు సోదరి మణులు రాఖి పౌర్ణమి రోజున సోదరి మణులు శనివారం రోజున గ్రామాల కు వస్తున్న సమయములో రోడ్డు పై రాకపోకలకు అంతరాయం ఏర్పడినప్పటికీ అక్క చెల్లెళ్ళు అన్నతమ్ముళ్ళు అనురాగాన్ని చా ట్నిపు చేసి సుఖ శాంతులతో జీవించాలని పండుగ వాతావరణం ఏర్పాటు చేసి ముగింపు పలికారు.



# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## చట్టాల అమలుకై ఐక్యమత్యంతో పోరాడుదాం

## తుడుం దెబ్బ ఐక్యవేదిక

*కొత్తగూడ ఆగస్టు 9 ప్రభాతవార్త*

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గాంధీ నగర్ నుండి ఆదివాసి వేషధారణతో, వాయిద్యాలతో నృత్యం చేస్తూ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కొమరం భీమ్ కాలనీ వద్ద కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని అంగడి సెంటర్లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసి సంక్షేమ పరిషత్, ఏ ఈ డబ్ల్యూ సి ఏ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్స్, ఆల్ ఇండియా ట్రైబల్ఫోరం, ఆదివాసీ సేన, తెలంగాణ ఆదివాసీ టీచర్స్ పెడరేషన్స్ నిర్వహించారు. ఆదివాసి వివిధ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల అమలుకై పార్టీలకు అతీతంగా ప్రతి ఆదివాసి ఉద్యమించాలని అన్నారు. అడవికి మూలవాసి అయినా ఆదివాసీలను అడవి నుండి దూరం చేయడానికి ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, ఉదాహరణ చూసుకుంటే కగారు పేరుతో మావోయిస్టుల పేరుతో ఆదివాసులను చంపేస్తున్నారని, అడవిలో ఉన్న సంపదను దోచుకోవడానికి కుట్రపూరితమైన దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ దాడులను ఆపకుంటే ఆదివాసీల పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఆదివాసులకు ఉన్న చట్టాలను అమలు చేయకుండా ఆదివాసులను నిర్వీర్యం చేయడానికి కోరుకుంటున్నాయని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎదిగిన ఆదివాసీలు తమ ఉనికి కోసం, చట్టాల అమలు కోసం పోరాటం చేయాలని అన్నారు. జీవో నెంబర్ 3 ను పునరుద్ధరణ చేయాలి, ఏజెన్సిలోని పాఠశాలల ఎత్తివేతను నిలిపివేయాలి, ఆదివాసీల ప్రాంతంలోకి గిరిజనేతరుల వలసలను నిషేదించాలి, 1/70 పేసా చట్టాలను పకడ్బదింగా అమలు చేయాలి, హరితహారంపేంట ఆదివాసీల భూములను లాక్కోవడం నిలిపివేసి అటవి హక్కుల చట్టాన్ని అమలు చేయాలి, ఏజెన్సీ డీఎస్సీ ని ప్రకటించి నిరుద్యోగ ఆదివాసి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, ఆదివాసీల ప్రాంతంలో ఆదివాసేతరుల కారణంగా అన్యాక్రాంతం అయిన వేలాది ఎకరాల భూమిని తిరిగి ఆదివాసీలకు ఇప్పించాలి, నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను తక్షణమే షెడ్యూల్డ్ గ్రామాల జాబితాలో చేర్చాలి డిమాండ్ చేశారు. ధారవత్ రాములు, స్పోర్ట్స్ స్కూల్ హెచ్ఎం సారయ్య, ఆర్ సి ఓ రత్నకుమారి, సాదరెడ్డిపల్లి పీజీహెచ్ఎం శ్రీనివాస్, ఎస్ ఓ చుంచ కొమ్మాలు , ఆదిలక్ష్మి ్మ, ఆదివాసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, మల్లెల రాము , మండల నాయకులు పూణెం సందీప్, రాజేష్, ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు వాసం వీరస్వామి, సిద్ధబోయిన బిక్షం, ఈసం స్వామి, ప్రొఫెసర్ సారయ్య , రైతు కూలి సంఘం నాయకులు బూర్క చిన్న వెంకటయ్య , వివిధ సంఘాల

# ముగిసిన భద్రకాళి పవిత్రోత్సవాలు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుపబడుతున్న పవిత్రోత్సవాలు శనివారం సాయంత్రం ముగిశాయి. శనివారం పవిత్రోత్సవక్షతు మహాపూర్ణాహుతి జరుపబడిన అనంతరం అమ్మవారికి పవిత్ర ధారణం జరిపి భక్తులను దర్శనానికి అనుమతించారు. వందలాది మంది భక్తులు పవిత్రలు అలంకరింపబడిన అమ్మవారిని దర్శించి పులకించిపోయారు. భద్రకాళి శరణం మమ అనే నామస్మరణతో దేవస్థానం మారుమ్రోగింది. సంవత్సరం మొత్తంలో అమ్మవారికి జరుపవలసిన పూజారాధనములలో అర్చకులవల్లగాని, భక్తులవల్లగాని, అధికారులవల్లగాని సంభవించిన లోటుపాట్లు తెలిసీతెలియక జరిగిన అపచారములవల్ల సంక్రమించిన పాపము తొలగిపోయి శుద్ధిసంవాదనంతో పాటు అమ్మవారికి జరుపబడిన సంవత్సర అరాధనా సంపూర్ణ ఫలప్రాప్తి జరిగి లోకకళ్యాణం కోసం ఈ పవిత్రోత్సవాలను దేవాలయాలలో జరుపుతారు. దేశం మొత్తంలో శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయం వైదికాగమనుసారం అరుపబడే పూజావిధానానికి అధారిటీగా ప్రజలు చెప్పుకుంటారు. ఇక్కడ జరిగే ఏ క్రతువైనా, ఉత్సవమైనా, ఆరాధనకైనా శాస్త్రాధారం తప్పకుండా ఉండితీరుతుంది. కాబట్టి వైదిక ఆగమ అనుయాయులు భద్రకాళి గుడి సంప్రదాయాన్నే ఆచరణలో పెట్టుకుంటారు.శనివారం శ్రావణ పౌర్ణమి రక్షాబంధన కార్యక్రమాన్ని వేలాదిమంది భక్తులకు పురోహితులు రక్షాబంధాన్ని జరిపారు. శ్రావణపౌర్ణమి రోజున పురోహితుడు ప్రజలకు రక్షాబంధనాన్ని జరపాలని భవిష్య పురాణంలో ఉన్నట్లు భద్రకాళి శేషు తమ ప్రవచనంలో తెలిపారు. ఇంట్లో ఆడపడచులతో ఆచారం ప్రకారం రక్షాబంధనం జరుపుకున్ననూ శాస్త్రపద్ధతిని అనుసరించి మంత్రోచ్చారణతో పురోహితుడి చేత రక్షయనం జరుపుకోవడం భక్తులు అదృష్టంగా భావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మాణ్యం, ధర్మకర్తలు శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, తొగరు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టులకు ఆహ్వానం

జనగామ టౌన్, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :
జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలతోపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సీనియర్ రెసిడెంట్ (ఎస్ఆర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగమణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ వేతంతో కూడిన ఉద్యోగాలు, వివిధ డిపార్ట్మెంట్లలో సీనియర్ రెసిడెంట్ (ఎస్ఆర్) 28ఖాళీలు ఉన్నాయన్నారు. ఈనెల 12వ తేదీన చంపక్‌హిల్స్ మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) కార్యాలయంలోని రెండవ అంతస్తులో ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు దరఖాస్తులను స్వీకరించబడునని తెలిపారు. 11గంటల నుంచి 4గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడునని తెలిపారు. ఆయా కేటగిరికి సంబంధించిన దరఖాస్తులను "డబ్లుడబ్లుడబ్ల్యు.జీఎంసీ.జనగాన్ " నుంచి ఒరిజినల్ ఫార్మెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అర్హత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

## ఏఎన్ఎం ఔట్‌సోర్సింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**- స్పెషల్ ఆఫీసర్ డి.రాణి**

జనగామ టౌన్, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :



జనగామ మండలం చౌడారం గ్రామంలోని కేజీబీవీ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుకు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీచేయుటకు అర్హులైన వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ డి.రాణి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్ ఏఎన్ఎం విద్యార్హత కలిగి ఉండాలని, పోస్టుకు వేతనం రూ.7,800 ఉంటుందని, జనగామ మండలానికి చెందిన అర్హతగల మహిళా అభ్యర్థులు ఈనెల 11వ తేదీ సాయంత్రం 4గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9010931250 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



తరిగొప్పుల, ఆగస్టు 9 (ప్రభాతవార్త):
తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ వేడుకలను అందరూ ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నా చెల్లెల ఆప్యాయత అనురాగాలతో ప్రతిఇంట్లో సంతోషాన్ని నింపాయి. అన్నదమ్ముల సోదరీల ఆప్యాయలతో ప్రతి కుటుంబంలో పండుగ సంతోషంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీదేవి పాత్రికేయ మిత్రులకు రాఖీ కట్టి సోదర భావంతో అందరు కలిసిమెలసి ఉండాలని కోరుకున్నారు.

## గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయంలో రాఖీ సంబరాలు

జనగామ కల్చరల్, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :
జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద ఉన్నటువంటి గణపతి ఆలయంలో శనివారం రాఖీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లోజు అక్షయ, చెల్లోజు నిక్షిత, గణపతి ఆలయంలో పూలమాలలతో స్వామివారిని అలంకరించి దీప, ధూప నైవేద్యంతో సమర్పించి స్వామివారికి రాఖీ కట్టి గణయ్య కరుణ కటాక్షాలు భక్తులందరి మీద ఉండాలని కోరారు. కృష్ణబావి వద్ద ఉన్న గణయ్య గత 30సంవత్సరాలుగా సంబరాలను నిర్వహిస్తున్నారని, కోరిన కోరికలు



## యువత రాజకీయాల్లోకి రాణించాలి

నర్మెట, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :



ప్రత్యక్ష రాజకీయాల్లో యువత కీలకపాత్ర పోషించాలని యువజన కాంగ్రెస్ నర్మెట మండలశాఖ అధ్యక్షుడు బుర్ర నరేష్ గౌడ్ అన్నారు. యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలకేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. దేశానికి వెన్నెముక లాంటి యువత ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించినప్పుడే అభివృద్ధి జరుగుతుందని ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలశాఖ అధ్యక్షుడు రాజమైన లక్ష్మీనారాయణ, మండల, జిల్లా నాయకులు ఫరీదుల లింగరాజు, దేవులపల్లి భాగ్యలక్ష్మీ, గద్దల శోభ, కన్నెబోయిన రామకృష్ణ, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, శివరాత్రి మహేష్, లింగాల ప్రశాంత్, మామిడాల వినోద్, గద్దల కుమార్, శ్రవణ్, సంపత్, భూక్య రవి, పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఖీపూర్ణిమ వేడుకలు

నర్మెట, ఆగస్టు 9 (ప్రభాతవార్త) :



అమ్మ నాన్నల ప్రతిరూపాలైన సోదరులకు రాఖీలు కట్టేందుకు వచ్చిన ఆడపడుచులతో శనివారం గ్రామాలలో సందడి నెలకొంది. అన్న తమ్ముళ్లకు రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్ల మిఠాయిలు తినిపించి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. తోబుట్టువులకు కట్నాలు అందించి సోదరులు తమ ఆప్యాయతలను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా సిబ్బంది తోటి సిబ్బందికి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. ఫార్మసిస్ట్ అనిల్‌కుమార్, అటెండర్ ఐలయ్య, స్టాఫ్ నర్సులు శ్రీలత, సునీత, విజయ పాల్గొన్నారు.

జనగామ వార్త



## వర్షాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలి

**- ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి.అనిల్‌కుమార్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పత్తి, కంది, పెసర, మొక్కజొన్న పంటలతోపాటు వరి పంటలకు మేలు చేకూరుతుందని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలవల్ల ఏయే పంటలకు లాభాలు చేకూరుస్తాయో ఆయన వివరించారు.

- వరి..: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వరి రైతుల్లో ఉత్సాహాన్ని నింపాయి. జిల్లాలోని పలు మండలాల్లో దుక్కి దున్నడం, నాట్లు వేయడం ఊపందుకుందన్నారు. సమయానికి నాటిన రైతులు పిలక/దుబ్బు చేసే దశలో ఉన్న వరిలో పైపాటుగా ఎకరానికి 50కిలోల యూరియా వేసుకున్నట్లయితే అధిక పిలకలు రావడానికి ఆస్కారం ఉందన్నారు. కొన్ని గ్రామాల్లో వర్షాలు ఆలస్యంగా రావడం వల్ల లేదా స్వల్పంగా నమోదు కావడం వల్ల, నారు ముదిరిందని రైతులు వాపోతున్నారు. ముదురు నారు సమస్య ఉన్నట్లయితే నాట్లు దగ్గర దగ్గరగా వేయాలని తెలిపారు. కుదురుకు ఎక్కువ మొక్కలు నాటాలని, ఎరువులను మూడు దఫాలుగా కాక రెండు దఫాల్లోనే వేయాలన్నారు. నాటిన వెంటనే 75 ఎరువులు, లేత పొట్ట దశలో మిగిలిన 25ఎరువులను వేయాలన్నారు.
- ప్రత్తి..: ఈ వర్షాకాలంలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులు అంతర కృషి చేయడానికి తద్వారా ఎరువులు వేయడానికి వీలు కలిగిందన్నారు. పత్తి విత్తిన 20,40,60, 80 రోజులప్పుడు 25కిలోల యూరియాను 10కిలోల పొటాష్‌తో కలిపి వేయాలన్నారు.
- మొక్కజొన్న..: మోకాలెత్తు, పూత దశలో ఉన్న మొక్కజొన్నకు ఎరువులు వేయడానికి ప్రస్తుత వర్షాలు అనుకూలమన్నారు. మోకాలెత్తున్న మొక్కజొన్నలో ఎకరానికి 50కిలోల యూరియా, పూత దశలో ఉన్న మొక్కజొన్నలో 50కిలోల యూరియాతో పాటు 20కిలోల పొటాష్‌ను వేయాలన్నారు.

# పల్లె రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**- రహదారుల నిర్మాణంతో గ్రామాలను అనుసంధానిస్తున్నాం**

**- ప్రతి గ్రామానికి పక్కా రహదారుల నిర్మించేదిశగా ప్రణాళిక**

**- రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయి**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**- 2.50కిలోమీటర్ల నన్యాతండా - బేతంపూడి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

కొత్తగూడెం, ఆగస్టు 9 - (ప్రభాతవార్త):
గ్రామీణ ప్రాంతాలకు రవాణాసౌకర్యం మెరుగుపర్చేందుకు ముమ్మరంగా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నామని, రహదారుల నిర్మాణం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అనతికాలంలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పంచాయతిరాజ్ రోడ్లశాఖ రూ.1.80కోట్ల నిధులతో మండలంలోని బేతంపూడి నుంచి నల్లవాగు మీదుగా నాన్యతాండా వరకు 2.50కిలోమీటర్ల బిటి రోడ్డు పనులకు శనివారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభలో కూనంనేని మాట్లాడుతూ... ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యం కల్పించి రవాణావ్యవస్థను మెరుగుపర్చడంతో పాటు గ్రామాలు, పట్టణాలను అనుసంధానించేందుకు నిరంతర కృషి జరుగుతోందని, రవాణా సౌకర్యం మెరుగుపడితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని అన్నారు. పంచాయతి రాజ్ శాఖ నుంచి నియోజకవర్గంలో 8.50కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి రూ.15కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. రహదారులతోపాటు ప్రజల కనీస అవసరాలైన విద్యుత్ సౌకర్యం, వైద్యం, డ్రైన్లు, త్రాగునీటి వసతి కల్పించేందుకు చేసిన కృషి ఫలితంగా ఇప్పటివరకు 80శాతం మేర పనులు పూర్తికాగా, కొన్ని గ్రామాల్లో నిర్మాణదశలో ఉన్నాయన్నారు. త్వరలోనే నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలు ఆవిష్కృతమవుతాయని, మునుపెన్నడూ లేని అభివృద్ధిని సాధించి చూపెడుతున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కచ్చితంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని దీనికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్యే కూనంనేనిని శాలువా, పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు, మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు, జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, టి.పాపారావు, ధర్మారావు, మూడు గణేష్, కొమారి కృష్ణ, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాంతి వనంలో వృక్షా బంధన్ సంబరాలు

నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం లోని శాంతి వనం లో వృక్షాలకు రక్షా బంధన్ కట్టి వన ప్రేమి గోకా రామస్వామి మొక్కల పై తనకు ఉన్న అపార మైన ప్రేమను చాటి చెప్పారు. ఈ సందర్భంగా వన ప్రేమి గోకా రామస్వామి మాట్లాడుతూ అన్నదమ్ములకు రాఖీ కడితే అక్కాచెల్లెళ్లకు అండగా ఉండి మీకు రక్షణ కల్పిస్తారు. కాని పుట్టిన నాటి నుండి మిమ్మల్ని తొట్టిలో జోల పాడి నీరు, నిప్పు, నీడ, కలప, ప్రాణ వాయువు నిచ్చి మీకు నిరంతర సేవలు రక్షణ నిచ్చే మొక్కలను నమ్ముకుంటే చెట్టు, వృక్షం అయి అన్నీ తాను అయి చూసుకుంటుందని అన్నారు. అన్నదమ్ములు లేని పిల్లలతో నేడు శాంతి వనం లో చెట్లకు రాఖీలు కట్టించి పిల్లలతో చెట్లతో సంతోషంగా గడిపారు. గతంలో అక్కాచెల్లెళ్లకు దూరమై జైళ్లలో మగ్గు చున్న ఖైదీలకు రాఖీలు కట్టించిన రామస్వామి నేడు వృక్షా బంధన్ కార్యక్రమంలో చెట్లకు రాఖీలు కట్టించి తనకు చెట్ల పై ఉన్న ప్రేమను చాటినందులకు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, బోయిని వెంకటస్వామి, మొగిలిచర్ల రాము తదితరులు గోకా రామస్వామి ని అభినందించారు.

## సోదరభావానికి ప్రతీక రాఖీ

ఖానాపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త



అన్న చెల్లెల్ల, అక్కా తమ్ముళ్ల సోదరభావానికి ప్రతీకగా రాఖీ పండుగ నిలుస్తుందని ఖానాపురం ఎస్ఐ రఘుపతి అన్నారు. శనివారం రాఖీ పర్వదినం సందర్భంగా తమ పోలీస్‌స్టేషన్ సిబ్బందితో కలిసి రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. తోటి మహిళా కానిస్టేబుల్ సిబ్బంది ఎస్ఐతో పాటు ఇతర పోలీస్ సిబ్బందికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు పలు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, అన్ని గ్రామాల్లో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంజాల పౌర్ణమి పండుగ

నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త

పట్టణంలోని పద్మశాలి భవన్‌లో రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని శనివారం పట్టణ కమిటీ అధ్యక్షులు జాజుల సాంబయ్య, బాల్నె జగన్ ల ఆధ్వర్యంలో జంజాల పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి గార్డెన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి కుల దైవం అయిన భక్తమార్కెండేయుని ఆరాధన గావించి కుల దైవం ఆశిస్సులతో కొత్త జంజాలకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యతకు కులబాంధవులు పాటుపడాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో అందరు కలిసి కట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని పద్మశాలీలు కూడా పురోహితంలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా పురోహితులు ప్రదీప్‌నేతను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి రాంపెల్లి లింగమూర్తి, పెండెం భాస్కర్, బంక పరమేష్, కూచన రవీందర్, కూచన రాజు, కందకట్ల సదానందం, బాల్నె బాలింగం, వెంగల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



సోదరభావానికి నిదర్శనమైన రక్షాబంధన్ శనివారం డివిజన్‌లో పలువురు ఘనంగా నిర్వహించుకున్నారు. రఖీపౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని శనివారం అక్కాచెల్లెల్లు తమ సోదరులకు రాఖీ కట్టి దీవించారు. వెలకట్టలేని బంధాలతో మనతో పాటు పుట్టి మనతో కలిసిన పెరిగిన బంధాన్ని గుర్తు చేస్తే మధురమైన వేడుకు సందర్భంగా స్నేహానికి ప్రతిరూపంగా నిలిచే రాఖీని కట్టి తమ సోదరులను దీవించారు. పట్టణంలో మాజీ మున్సిపల్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఇంట్లో ఈ వేడుకలను నిర్వహించారు.

## రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నల్లబెల్లి, ఆగస్టు 9, ప్రభాతవార్త

ఈ ఏడాది పంట సాగుకు సంబంధించిన రైతుబీమా 2025 కోసం అన్నదాతలు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బన్న రజిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు కొత్తగా వచ్చిన పట్టేదారు పాస్‌పుస్తకాలకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీనికి సంబంధించి కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు సంబంధిత ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు పట్టేదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌తో పాటు దరఖాస్తు పత్రంలోని వివరాలను స్పష్టంగా నింపడంతో పాటు సంతకం చేసి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని ఆమె కోరారు. ఈ ఏడు రైతు బీమా చేయుటకు చివరి తేది 12 ఆగస్టు 2025 వరకు ఉందని ఈ అవకాశాన్ని మండల అన్నదాతలు సద్వినియోగ పరుచుకోవాలన్నారు.

## సాంప్రదాయబద్ధంగా రక్షాబంధన్ వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



రక్షాబంధన్ పర్వదిన వేడుకలు మండలంలో శనివారం ఘనంగా సాంప్రదాయ బద్దంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని అనాది కాలం నుండి వస్తున్న ఆచార, సాంప్రదాయాలకు అనుగుణంగా వేడుకను జరుపుకున్నారు. అన్నా చెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా వేడుకలను ఉదయం నుండి తెలంగాణ ఆడపడుచులు వయోభేదం లేకుండా తమ సోదరులకు రాఖీలు కట్టి అనుబంధానికి చాటుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఉదయం నుండే మండలంలో రాఖీ పౌర్ణమి సందడిగా నెలకొంది.

## మొక్కల పైనే జీవకోటి మనుగడ

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



మొక్కలపైనే జీవకోటి మనుగడ ఆధారపడి ఉంటుందని పాత ముగ్గుంపురం గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య అన్నారు. రాఖీ పౌర్ణమి, 20వ వివాహ వేడుక సందర్భంగా శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పండుగకు గుర్తుగా నాటిన మొక్క చిరకాలం ఉంటుందని తాము ఆకాంక్షిస్తున్నామన్నారు. ఇలానే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలన్నారు. దీంతో ఎన్నో రకాల ఉపయోగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బందువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## మహాపాదయాత్రను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



ఈ నెల 11న హన్మకొండలో చేపట్టబోయే తెలంగాణ ఆత్మగౌరవ మహాపాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి కొడగాని రాజీవరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ పాదయాత్ర చేపట్టబోతున్నా మన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎంతో మంది బలిదానాలు, ఆత్మత్యాగాలు చేశారన్నారు. అలాంటి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాగా ఈ పాదయాత్రకు ఉద్యమకారులు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

## తమ్ముడిపై మమకారంతో విగ్రహానికి రాఖీలు

చెన్నారావుపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త



తమ తమ్ముడు భౌతికంగా దూరమైనప్పటికి తమ యొక్క మమకారాన్ని సోదర భావాన్ని చాటుకునేలా అక్కలు తమ్ముడి విగ్రహానికి రాఖీలు కట్టిన దృశ్యం మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోనగిరి సారయ్య కుమారుడు బోనగిరి హరికృష్ణ గత ఐదు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అతనికి అన్నెబోయిన శిరీష, సంకెళ్ల ప్రవళిక అనే ఇరువురు అక్కలు ఉన్నారు. కాగా శనివారం రాఖీపౌర్ణమి సందర్భంగా వారు కుటుంబ సభ్యులతో తమ్ముడి విగ్రహానికి రాఖీలు కట్టి తమతో గడిపిన రోజులను స్మరించుకున్నారు. ఇలానే వారు ప్రతి ఏటా సోదరభావానికి గుర్తుగా రక్షాబంధన్ నిర్వహిస్తున్నారు.

## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

బయ్యారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ ఛైర్మన్ వెనిగల్ల రవికుమార్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాజంపేటలో శనివారం చేతన ఫౌండేషన్ సహకారంతో 50కుట్టుమిషన్‌లు 50మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళు, స్వయం ఉపాధి కోసం 50మందికి కుట్టు మిషన్లు, చిరు వ్యాపారస్తులకు 50మందికి నాలుగు చక్రాల తోపుడు బండ్లు, 60మందికి కృత్రిమ పాదాలు ఫౌండేషన్ తరుపున అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, చేతన ఫౌండేషన్ సభ్యులు వెనిగల్ల వెంకటేశ్వరరావు, దొడ్డ సీతారామయ్య, తాత గణేష్, చంద్రకాంత్ నవీన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అక్క అనురాగం..తమ్ముడి మమకారంతో

## జిల్లాలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

*భూపాలపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త*

రక్షాబంధన్ అంటేనే అక్కా తమ్ముళ్లు..అన్నా చెల్లెల అనురాగం, మమకారంతో.. ప్రేమానుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రేమని తి లకంగా పెట్టి..రాఖీని రక్షగా కట్టి..మంగళ హారతిని ఆశీస్సులుగా ఇచ్చి..నోటిని తియ్యగా చేసి..ఆనందించే వనితే సోదరీ..ఏడాదికోమారు అక్కా తమ్ముళ్ల, అన్నా చెల్లెళ్ల అపురూప కలయిక..ఆప్యాయతనురాగాల పొందిక..పవిత్ర బంధాల మేళవింపు..ప్రకాశించే రాఖీ కిరణాల సొంపు..భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాల వేదికగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎక్కడెక్కడో ఉండే సోదరీమణులు తమ ప్రేమకు, అభిమానానికి గుర్తుగా తమ సోదరులకు రాఖీ కట్టేందుకు వెళ్తారు. అక్కా చెల్లెళ్ళు తమ అన్నదమ్ముల ముఖాన తిలకం దిద్ది, చేతికి ప్రేమగా రాఖీ కట్టి..మిఠాయి తినిపిస్తారు. సోదరులు తమ శక్తి కొద్ది కానుకలు ఇస్తారు. ఒకరికొకరు తీపి తినిపించుకొని అనుబంధాన్ని పంచుకుంటారు. ఏటా శ్రావణ పౌర్ణమి రోజున రక్షాబంధన్ (రాఖీ) పండుగను నిర్వహించుకుంటారు. రాఖీ పండుగపై పురాణాల కథనం ప్రకారం రకరకాల కథలు ప్రచారంలో ఉన్నాయన్నారు. అలెగ్జాండర్ చక్రవర్తితో ఆ కాలంలో జరిగిన యుద్ధంలో పురుషోత్తముడనే రాజు ఓటమి పాలవుతాడు.



అతడిని బందీ చేసి తీసుకెళుతున్న సమయంలో ఆయన భార్య రాణి సంయుక్త అలెగ్జాండర్ దగ్గరకు వెళ్లి రాఖీ కడుతుంది. దీంతో సంయుక్తను చెల్లెలుగా భావించి ఏం కావాలో కోరుకోమంటే..తన భర్త పురుషోత్తముడిని బందీ నుంచి విముక్తి చేయాలని వేడుకుంటుంది. వెంటనే పురుషోత్తముడిని విడుదల చేసి..సంయుక్తకు విలువైన కానుకలు ఇచ్చి అలెగ్జాండర్ వెళ్ళిపోతాడనేది చరిత్ర చెబుతుందని..అలాగే దుష్టశక్తులను పార ద్రోలడానికి..యుద్ధంలో విజయం సాధించడానికి..రక్షాబంధన్ ధరించాలని శ్రీకృష్ణుడు చెప్పినట్లుగా మరో కథ ప్రచారంలో ఉందన్నారు. ఏదైనా కార్యక్రమం తలపెట్టినప్పుడు రక్షను ధరించడం హైందవ ఆచారం. ఆ కార్యక్రమం ఏ విఘ్నాలు లేకుండా సజావుగా సాగాలని, అనుక్షణం లక్ష ్యం గురించి గుర్తు చేసేందుకు ఈ రక్షను ధరిస్తారు. వివాహం, యజ్ఞ యాగాదులు, వ్రతాలు, నోములవంటి కార్యక్రమాల్లో ఈ రక్షాధారణ తప్పనిసరిగా ఉంటుంది. పూర్వకాలంలో యుద్ధానికి వెళ్లే భర్తలకు భార్యలు, సోదరుల క్షేమాన్ని కాంక్షి స్తూ సోదరీమణులు రక్షలు కట్టేవారు. కాలక్రమేణా రక్షను సోదర ప్రేమకు చిహ్నంగా కట్టే విధానం వచ్చింది. ఈ రక్షను కట్టడంలో ముఖ్య ఉద్దేశం..వారి క్షేమాన్ని కోరడమే..అలాగే ధర్మరక్ష..అంటే ధర్మాన్ని రక్షి ంచడం! ధర్మం అంటే ఇక్కడ మతం అని కాదు..న్యాయాన్ని, సత్యాన్ని రక్షి ంచడం. సహోదరత్వాన్ని, మైత్రీ బంధాన్ని రక్షి ంచడం. బౌద్ధం చెప్పిన జాలీ, దయ, కరుణలను కాపాడుకోవడం. ఇది ఒక ప్రాంతానికి, ఒక దేశానికి సంబంధించినది కూడా కాదు. విశ్వజనుల శ్రేయస్సును ఉద్దేశించి ఏర్పరచుకున్నవి. బౌద్ధంలో సత్యానికి, అహింసకి, శీలానికి, శాంతికి ఎల్లలే లేవు. ఇది చాటి చెప్పడానికి బౌద్ధారామాలలో ధర్మరక్షలు ( రక్షాబంధనలు ) కట్టుకుంటారు. దాన్ని ఉపయోగించి రొగ్జానా తన భర్త ప్రాణాల్ని కాపాడుకుంటుంది. అప్పటినుండి అది అన్నాచెల్లెళ్ల..అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయ్యింది. పవిత్ర రక్షాబంధన్ కార్యక్రమమును జిల్లావ్యాప్తంగా కుటుంబ సభ్యుల నడుమ ఎంతో సంబరాలతో జరుపుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*భూపాలపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టినందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ విశ్వాస్ రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మంజునగర్ లెవెన్ కె.వి ఫీడర్ పై చెట్లకు మరమ్మతులు చేస్తున్నందున జవహర్ నగర్ కాలనీ, 5 ఇంక్లైన్ ,లారీ అడ్డ, మైసమ్మ కాలనీ, కలెక్టర్ ఆఫీస్, మంజూరు నగర్, బీసీ కాలనీ, పుల్లూరి రామయ్య పల్లి, వెంకటేశ్వర కాలనీ, వెంగళరావు వెంచర్, జిఎంఆర్ వెంచర్, కుందూరుపల్లి, మాధవరావుపల్లి ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం

*భూపాలపల్లి, ఆగస్టు 09, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఆదర్శ పద్మశాలి సహకార సంఘం సుభాష్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో, రాఖీ పౌర్ణమి మరియు జంధ్యాల పౌర్ణమి సందర్భంగా జంధ్యా ధారణ కార్యక్రమం, సంఘం అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ కాలనీ రామాలయం గుడిలో అంగరంగ వైభవంగా నిర్వహించగా సంఘం ముఖ్య సలహాదారులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. మొదటగా మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి వెలిగించడం జరిగింది, అనంతరం ఆలయ పూజారి వాసు అయ్యగారు గారి ఆధ్వర్యంలో హాజరైన పద్మశాలి లందరికీ నూతన యజ్ఞోపదారణ చేయించడం జరిగింది , అనంతరం అధ్యక్షులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి లందరూ ఐక్యమత్యంతో మెలగాలని సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపాడు, పరస్పర మైత్రి కోసం రక్షాబంధనం కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవ అధ్యక్షులు గోరంటల విక్రమ్ సేన, ఉపాధ్యక్షుడు చీకటి తిరుపతి, కమిటీ సభ్యులు కౌట్ల అశోక్ కుమార్, బూర్ల రమేష్ బత్తుల హరినాథ్, కోశాధికారి కూచన కిషన్ ప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్ మరియు 60 మంది కుల సభ్యులు పాల్గొన్నారు.

## బొట్ల సుధాకర్ ను సన్మానించిన ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు రవీందర్

*రేగొండ ఆగస్టు 9 ప్రభాతవార్త :*



ప్రభుత్వ ప్లీడర్ గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన బొట్ల సుధాకర్ ను ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్ సన్మానించారు. శనివారం మండల కేంద్రంలో ని తన నివాసంలో బొట్ల సుధాకర్ గవర్నమెంట్ ప్లిడర్ గా నియమితులైన సందర్భంగా వారికీ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్ శాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత, భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఎస్సీ, ఎస్టీలను గుర్తించి వారికి సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. భూపాలపల్లి శాసనసభ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు రేగొండ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ తరఫున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. బోట్ల సుధాకర్ మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు. రామన్నగూడెం తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు భానోతు చందులాల్, ధరంసోతు రవి పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త:*



యూత్ కాంగ్రెస్ 65 దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రి రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ కిరణ్, తీగల నాగరాజు, కటుకూరి సు మన్ , రమణ కుమార్, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేగొండలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

*రేగొండ ఆగస్టు 9 ప్రభాతవార్త :*

రేగొండ, గోరి కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు ఉదయమే తలంటు స్నానాలు ఆచరించి రాఖీలను తమ ఆరాధ్య దైవాల చిత్రపటాల ముందు ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి సోదరా భావాన్ని చాటుకున్నారు. అక్కా చెల్లెల్లు, అన్నదమ్ముల ప్రేమానురాగాల బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ రోజు అక్కా చెల్లెల్లు పుట్టింటికి వచ్చి అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తీనిపించుకొని ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు. ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాగినేని సంపత్ రావు కు,పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావుకు, మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య కు తమ సోదరీమణులు, గ్రామ మహిళలు రాఖీలు కట్టారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్ కు, పున్నం రవికి గ్రామంలోని మహిళలు రాఖీలు కట్టారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ నాయకులు తమ సోదరీ సోదరీమణులతో పాటు, మహిళ నాయకురాళ్లతో, ఆయా గ్రామాల మహిళలతో రాఖీలు కట్టించుకుని ఆ రాఖీ పండుగ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. రేగొండ బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కొలెపాక బిక్షపతి తన సోదరీమణులతో రాఖీలు కట్టించుకుని వాళ్ల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఆయా గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు తమ సోదరీమణులతో రాఖీలు కట్టించుకుని సోదరా భావాన్ని వ్యక్తం చేశారు. తమ సోదరీమణులకు కట్న కానుకలు అందజేశారు. గోరికొత్తపల్లి, రేగొండ మండలాలలోని 36 గ్రామపంచాయతీలో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రాఖీలు కట్టేందుకు తమ పుట్టింటికి వెళ్లే మహిళలు బారులు తీరారు. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు ఇతర గ్రామాల్లో ఉన్న మహిళలు పుట్టింటికి చేరుకున్నారు. రాఖీ దుకాణాలు పండుగ వేళ కళకళలాడాయి.



## పోలీస్ స్టేషన్ లో ఘనంగా రక్షాబంధన్

*చిట్యాల, ఆగస్టు 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ లో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుల్స్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ తో పాటు సెకండ్ ఎస్ఐ ఈశ్వరయ్య , ఏఎస్ఐ సమ్మిరెడ్డి, మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ చంద్రమోళి, కానిస్టేబుల్స్ సందీప్, నాగరాజు, రంజిత్, పి సందీప్, రమణ, హోంగార్డ్స్ సీతారాం, ప్రసాద్ లను మహిళా కానిస్టేబుల్స్ నాగమణి, శ్రావణి, మమతలు రాఖీలు కట్టి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మండలం లోని మహిళా సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఇందిరా సౌర గిరిజల వికాసాన్ని వేగవంతం చేయాలి



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఇందిరా సౌర గిరిజల వికాసాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైద్రాబాద్‌లోని సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్ఓఎఫ్ఆర్ భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజుల్లోగా సమర్పించాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్‌లు వారం లోగా సంబందిత వివరాలను ఎనర్జీ డిపార్ట్‌మెంట్‌కు పంపించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6.17లక్షల ఎకరాల్లో సొలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మూడు సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. మహబూబాబాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సొలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్‌శాఖ ఎస్.ఈ విజేందర్‌రెడ్డి, డిఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## హాకి క్రీడాకారున్ని అభినందించిన ఎమ్మెల్సీ

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు9,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెలలో జరిగిన జూనియర్ హాకీ క్రీడాపోటీల్లో మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డు సాంక్రియతండాకు చెందిన ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థి భూక్య భరత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు భరత్‌ను ఇంటికి పిలిపించుకొని అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనభర్చి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకరావాలని సూచించారు. త్వరలో పంజాబ్ రాష్ట్రంలో జరుగనున్న జూనియర్ జాతీయ హాకి జట్టులో ఆడనున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు భరత్‌ను అభినందించారు.

## వినూత్న రీతిలో రాకీపౌర్ణమి వేడుకలు

**-ప్రజా హృదయం సేవాసంస్థ ఆధ్వర్యంలో చెట్లకు రాఖీలు కట్టారు**

మహబూబాబాద్,ఆగస్టు9,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో ప్రజాహృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెట్లకు రాఖీలు కట్టి వినూత్న రీతిలో శనివారం రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రేమికుడు ధైద వెంకన్న, మాదరబోయిన యాకన్నలు మాట్లాడుతూ చెట్లు లేకుండా మానవ మనుగడ కొనసాగదని వృక్షాలను పరిరక్షించి పచ్చని వాతావరణం నెలకొల్పాలని గత ఏడు సంవత్సరాలుగా ఆడపడుచులతో పసుపు,కుంకుమలు పెట్టి రాఖీలు కట్టించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతిని ఆరాదించే సాంప్రదాయం మనదేశంలో ఎక్కువగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో చెట్లను నరికివేయడం వలన ఆక్సిజన్ లేక మానవులు ఏ విధంగా వీపుకు ఆక్సీజన్ పెట్టుకొని తిరుగుతారో తన వీపుకు సొలేడర్ కట్టుకొని ఒక చేతితో మొక్కను పట్టుకొని ధైద వెంకన్న చేసిన ప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గుంటి రామక్క, లింగన్న, కోమలత, స్వప్న, మంజుల, కార్తీక్, ఐలేష్, హరీబాబు, జంగా కుమార్, రాములు, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రైతుభీమా పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

**-మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు9,ప్రభాతవార్త:



రైతుభీమా పథకం 2025-26సంవత్సరానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి శనివారం తెలిపారు. వారు మాట్లాడుతూ భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టాపాస్ బుక్ వచ్చిన వారు 5జూన్ 2025వరకు రెవెన్యూ పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టా వచ్చిన రైతులు మాత్రమే రైతుభీమా కోసం ఈ నెల 13లోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ధరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ధరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. రైతుభీమాలో నామిని పేరు, ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి ఈ నెల 12వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు. 18నుండి 59సంవత్సరాల వరకు మాత్రమే అర్హులన్నారు. ధరకాస్తు చేసుకునేవారు ధరఖాస్తు ఫారం, రైతుపట్టాపాస్‌బుక్, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులను క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలన్నారు.

## వార్త రిపోర్టర్ కుటుంబానికి పరామర్శ

బయ్యారం,ఆగస్టు9,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన వార్త రిపోర్టర్ సంకపల్లి సుమన్‌రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ గత నెల 14న అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య సంజీవ్‌నాయక్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతికున్న రోజుల్లో ఎవరికి ఎంత మంచి చేశామో అదే చివరకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి టిఆర్ఎస్ నాయకులు చీమల సత్యనారాయణ, సునిల్ నాయక్, ఇంద్రారెడ్డి, బాలకృష్ణ, గోపాల్‌నాయక్, చిరంజీవి, కృష్ణనాయక్, విజయ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కులను పరిరక్షించాలి

బయ్యారం,ఆగస్టు9,ప్రభాతవార్త:



ఆదివాసి హక్కులను పరిరక్షించాలని జేఏసీ ఛైర్మన్ వర్స ప్రకాష్ అన్నారు. ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని బయ్యారం కొత్తపేట గ్రామాల్లో కొమురంభీం విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. మండల జెఎసి కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామంలో కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలతో కొత్తపేట కరెంట్ ఆఫీస్ నుండి గంధంపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఈసం నారాయణ, పూనెం శ్రీనివాస్, ఈసం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ వట్టం ఉపేందర్, వేప సీతయ్యలు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి హక్కుల దినోత్సవం రోజున హక్కుల పరిరక్షణకై ఆదివాసి సమాజం ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు. తీర్మాణాన్ని ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాష్ట్రపతికి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రమణ లక్ష్మయ్య, శ్రీనాథ్, వెంకటేశ్వర్లు, ఊకె పద్మ, కోటయ్య, నారాయణ, అలెం కృష్ణ, సోమేష్, నాయకులు ఆదివాసి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు9,ప్రభాతవార్త:




ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ మాట్లాడుతూ 1994లో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రతి యెడాది ఆగస్టు తొమ్మిదిన ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఇది కేవలం జ్ఞాపక దినం కాదని మన హక్కులు, భూములు, అడవులు, సంస్కృతి, భాష, ఆచారాలను కాపాడుకునే సంకల్ప దినోత్సవం అన్నారు. గిరిజనుల భూములు, అడవులు పెట్టుబడి దారుల చేతుల్లోకి వెళ్లే ప్రమాధం ఉందని సాంప్రదాయ జీవన విధానాన్ని, ప్రకృతి ఆరాధనను, భవిష్యత్ తరాల స్వేచ్ఛను కాపాడడం మనందరి బాద్యత అన్నారు. కొమురంభీం, సేవాలాల్ మహరాజ్, ఠానునాయక్‌ల స్ఫూర్తితో గిరిజనుల హక్కుల కోసం కలసికట్టుగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూక్య కళ్యాణ్, వెంకన్న, సురేష్, నాగరాజు, కృష్ణ, పింప్లి, లక్ష్మణ్, భద్రు, సుందర్, నాగరాజు, అనిత పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి పతీవియోగం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళావిభాగం అధ్యక్షురాలు నునావత్ రాధ భర్త ప్రభుత్వ ఉద్యోగి వీరునాయక్ అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఫోన్ ద్వారా నునావత్ రాధను పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు గూడూరు మండలం రాములుతండాలో వీరునాయక్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట గుగులోతు రమేష్, జిల్లా నాయకులు ముంజాల రాజేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

## 13 లోగా దరఖాస్తు చేసుకోవాలి



**కామేపల్లి,ఆగష్టు 9 ప్రభాత వార్త:**

రైతు బీమా పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు,కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి శనివారం కోరారు.జూన్ 5, 2025 నాటికి కొత్తగా పట్టాదా రు పాస్ పుస్తకం కలిగి 18 నుంచి 59 ( 14.8.1966 నుండి 14.8.2007 మధ్య జన్మించిన వారై ఉండాలి) సంవత్స రాల వయసు కలిగిన రైతులందరూ రైతు బీమా పథ కం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు బీమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు బీమా లో మార్పులు,చేర్పులు, ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ 12.8.2025 అని తెలిపారు.

13.08.2025 తేదీ రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేయుటకు చివరి తేదీ అని తెలిపారు.ఈ విషయాన్ని గమనించి కొత్తగా జూన్ 5,2025 నాటికి కామేపల్లి మండలంలో కొత్తగా పట్టా పాస్ బుక్స్ వచ్చిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ని కలిసి రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖా స్తు పత్రానికి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డులో 18 సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ మేరకు కొమ్మినేపల్లి పంచాయతీలో ప్రచారం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. అర్హులైన రైతుల నుండి ఏ డి ఏ కొంగర వెంకటేశ్వరరా వు, ఏవో బి.తారా దేవి,ఏఈ వో భాస్కర్ రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రైతులు బండి ఉపేందర్,పల్లె ఉపేందర్, బండి నాగేశ్వరరావు,వెంకట మ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంతోషానందాలలో రక్షాబంధన్ వేడుకలు

**..కొణిజర్ల ఆగష్టు 09 ప్రభాత వార్త:**





భారతదేశ హిందూ సాంప్రదాయ పండుగల్లో భాగంగా అత్యంత నిష్ఠాప్రీతిగా జరుపుకునే స్నేహ, రక్త బంధువుల పండుగ రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్). సోదరులు సోదరీమణుల మధ్య ఉన్న ప్రత్యేకమైన చెదరని నమ్మక బంధానికి ప్రతీకగా చెప్పుకొని జరుపుకోవడం పురాతన కలం నుండి అనవాయితీలో భాగమే. ఇట్టి రాఖీ పండుగను పురస్కరించుకొని శనివారం కొణిజర్ల మండలంలో గ్రామ గ్రామాన ఆడపడుచులు తమ అన్నదమ్ములకు ఘనంగా రాఖీలు కట్టి దేవుని దయతో సుఖసంతోషానందాలతో నూరేళ్ల ఆయుష్షు కలిగి వర్ధిల్లాలని ఆడపడుచులు దీవెనలు అందించారు.

ఈ సందర్భంగా ఆడపడుచులు మాట్లాడుతూ మాతోటి రక్తబంధువులు, స్నేహితులు ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉంటూ, మాపై రక్షణ బాధ్యతగా కలిగి ఉండాలని దీవెనలుకోరి,సుదూర ప్రాంతాల నుండి రావడం ప్రయాసతో కూడుకున్నదైనా తోడబుట్టిన వారి కోసం తమ పుట్టినిల్లుకి రావడం గొప్ప భాగ్యం అని సంతోషాన్ని వ్యక్తి పరిచారు.

ఈ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా ఆడపడుచులు సంతోషానందాలతో సందడి వాతావరణం సంతరించుకుంది.ఇట్టి రాఖీ వేడుకలను కుల, మత,భేదం లేకుండా ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వంతో జరుపుకొని భారత దేశ ఖ్యాతిని చాటారు.

# అన్నదాతలకు రాఖీలు కట్టిన వ్యవసాయ అధికారి

**కామేపల్లి,ఆగష్టు 9 ప్రభాతవా ర్త:**



కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్యా తారాదేవి రాఖీ పౌర్ణమి నాడు పొలం బాట నిర్వహించారు.కొమ్మినేపల్లిపంచాయతీ పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న అన్నదాతలకు శనివారం రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించి ఆశీర్వదించా రు.వానా కాల లో సాగుచేసిన పంటలు అధిక దిగుబడిని ఇవ్వాలని తద్వారా అన్నదాత లు ఆర్థికంగా బలోపేతమై ప్రగతి పథంలో పయణించాల ని,మండలం వ్యవసాయ రంగంలో ఆదర్శంగా నిలవా లని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షి ంచారు.అన్నదాతలకు బొట్టు పెట్టి రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి అంతా వారికి మంచి జరగాలని ఆశీర్వదించారు. వ్యవసాయ సాగులో మె ళకువలఖిపై రైతులకు ప్రత్యక్ష పద్ధతిలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పర్చడం జరిగింది.పండుగ నాడు ఏవో పొలం బాట నిర్వహించడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జలగం మంగపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**కామేపల్లి,ఆగష్టు 9 ప్రభాత వార్త:**

ప్రపంచ ఆదివాసి దినోత్సవం ను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా కామేపల్లి మండలం ఊటవా గు గ్రామంలో నిర్వహించారు. వేడుకల విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. ఆదివాసీల అభివృద్ధి సంక్షేమానికి పాలక ప్రభుత్వాలు పాటుపడాలని వారి హక్కులను సంరక్షి ంచా లని కోరారు.అనంతరం ఊటుకూరు,పింజరమడుగు, మద్దులపల్లి,కెప్టెన్ బంజర గ్రామాలలో జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ,జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, గంగరాజు, సోమయ్య,ముఖేష్, రవీందర్,వెంకటేశ్వర్లు, కొరపాటి సీతారాములు,చిన్న రామచంద్రయ్య,అనంత రాములు,ఎట్టి రాములు, మీసం కోటేష్,రాంబాబు,బుర్ర వెంకటేశ్వర్లు,రాములు పాల్గొన్నారు.

# కోదాడకు జవహర్ నవోదయ విద్యాలయం..

**..కోదాడ, ఆగష్టు 9, ప్రభాతవార్త :**

పట్టణంలోని కేఆర్ఆర్ డిగ్రీ కాలేజీ సమీపంలో 19.12 ఎకరాల స్థలంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాల మంజూరి అయినట్లు రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన జీవోను శనివారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ. శాశ్వత స్థలం నిర్మాణానికి 50 కోట్లు. నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ప్రధాన కార్యాలయం టెండర్లు ఖరారు చేసినట్లు తెలిపారు. నిర్మాణం త్వరలో ప్రారంభమై రెండేళ్లలో పూర్తవుతుందని, జిల్లా కలెక్టర్ జెఎన్వి ఛైర్మన్ గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్ర పాఠశాలల వ్యవస్థ, దీనిని 1986 సంవత్సరంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ స్థాపించారు. ఇది గ్రామీణ జనాభాకు 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉచిత నివాస విద్యను అందించే కేంద్ర ప్రభుత్వ ఆధారిత విద్యా సంస్థ. పూర్తిగా నివాస సంస్థ అయిన ఈ పాఠశాల జిల్లాలోని ప్రతిభావంతులైన పిల్లలకు ఉచిత, నాణ్యమైన ఆంగ్ల మాధ్యమం సిబిఎస్ఇ నమూనా విద్యను అందిస్తుందనీ పేర్కొన్నారు. విద్యార్థులందరికీ ఉచిత బస, వసతి, నాణ్యమైన విద్య లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అన్ని పాఠ్యపుస్తకాలు, నోట్బుక్లు, పాఠశాల సంచులు, నాలుగు

# తృటిలో తప్పిన పెనుప్రమాదం

**అశ్వాపురం(ప్రభాత వార్త)**





మణుగూరు నుండి కొత్తగూడెం వెళుతున్న పల్లె వెలుగు బస్సు మార్గమధ్యంలో మిట్టగూడెం వద్ద వెనుక రెండు టైర్లు ఊడిపోయినాయి.అసలే రాఖీ పౌర్ణమి కావటం తో ప్రయాణికులు కూడా ఎక్కువగానే ఉన్నారు.టైర్లు ఊడిపోయి ప్రక్కనే టూ వీలర్ పై ప్రయాణం చేస్తున్న వారికి తగిలి వారికి తీవ్ర గాయాలైనవి.వీరిని మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించారు.ప్రయాణికులు బస్సు ట్రావెలింగ్ కెపాసిటీ ని మించి ఉన్నారని,అధిక లోడ్ కారణంగానే ప్రమాదం సంభవించిందని,దురదృష్టవశాత్తు అదుపుతప్పివుంటే ప్రయాణికులకు పెనుప్రమాదం జరిగేదని,సంబంధిత అధికారులు భద్రత పై కూడా దృష్టి పెట్టాలని ప్రత్యక్ష సాక్షులు తెలియచేసారు.

# రాగితీగ దొంగలించిన వ్యక్తులు అరెస్టు.



**పినపాక, ప్రభాతవార్త,ఆగష్టు 9.**

మండల పరిధిలోని సింగిరెడ్డిపల్లి గోదావరి వద్ద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన ట్రాన్స్ఫారం లోని రాగి తీగ దొంగతనానికి పాల్పడిన ఐదుగురు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు.ఇ బయ్యారం పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగి తీగ చోరీ ఘటనలో దొంగతనానికి ఉపయోగించిన వ్యక్తులతో పాటు వారి వద్ద నుంచి కియా కారు,4 లక్షల రూపాయల విలువైన రాగి తీగ,ఐదు చరవాణిలు,ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ట్రాన్స్ఫారంలోని రాగి తీగను దొంగిలించిన కేసును తక్కువ సమయంలో చాకచక్యంగా ఛేదించిన ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ సురేష్ లను డీఎస్పీ రాఘవేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# గంజాయి పట్టివేత

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 09 :**

మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామం వద్ద పోలీసులు శనివారం 32కేజీల గంజాయి పట్టుకున్నారు. మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తోగ్గూడెం గ్రామం వద్ద శనివారం ఉదయం ఎస్సై రంజిత్ ఆధ్వర్యంలో వాహనతనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో భద్రాచలం నుంచి వరంగల్కు ఆటోలో తరలిస్తున్న 32కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరిసీతారామరాజు జిల్లాకు చెందిన శ్రీనివాస్, మహబూబాబాద్కు చెందిన కుమార్లు ఆటోలో వస్తుండగా తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సైని చూసి అనుమానాస్పదంగా కనిపించడంతో ఆటోను పరిశీలించారు. అందులో 15ప్యాకెట్ల గంజాయి పట్టుబడింది. దీంతో వారిని అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.16లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు.

# మహదేవపూర్ సీఐగా నల్లగట్ల వెంకటేశ్వర్లు

**మహాదేవపూర్, ఆగష్టు 9, ప్రభాతవార్త**



కాటారం పోలీస్ సబ్ డివిజనల్ పరిధిలోని మహదేవపూర్ సీఐగా నల్లగట్ల వెంకటేశ్వర్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈయన ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీసీఎస్ సీఐగా విధులు నిర్వహిస్తు న్నారు. మహదేవపూర్ సీఐ రామచంద్రరావు ఇటీవల కరీంనగర్ వన్ టౌన్ సీఐగా బదిలీ కావడంతో ఖాళీ ఏర్పడింది. కొత్త సీఐ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలికి పతి వియోగం

### నివాళులర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపి

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ భర్త వీరునాయక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. కాగా అతని మృతదేహాన్ని స్వగ్రామమైన మండలంలోని రాములతండా గ్రామానికి అదే రాత్రి తరలించారు. భూపాలపల్లి జిల్లాలో వ్యవసాయశాఖ ఎడిఎగా విధులు నిర్వహిస్తున్న వీరునాయక్ నెల రోజుల క్రితం అనారోగ్యంతో తీవ్ర అస్వస్థతకు గురికాగా హైదరాబాద్‌లోని ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. కాగా వీరునాయక్ మృతదేహాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమ, మాజీ ఎంపి మాలోతు కవితలు శనివారం సందర్శించి నివాళులర్పించారు. కంటికి ధారగా రోదిస్తున్న రాధను, మృతుడి సోదరులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి,



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధులతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు ఉన్నారు. వీరునాయక్ మృతితో రాములుతండాలో విషాదం అలుముకుంది. తండావాసులు, బంధుమిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య శనివారం సాయంత్రం అంత్యక్రియలు పూర్తి చేసారు




## గంగారం మండలంలో రాఖీ పౌర్ణమి సంబరాలు

*గంగారం ఆగస్ట్ 09 ప్రభాతవార్త:*



అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి కైనా మండలం లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను అంనందంగా జరుపుక ున్నారు అన్నా చెల్లెల్లు.అక్క తమ్ముళ్ల ఆత్మీయ బంధానికి గుర్తుగా జరుపుకునే రాఖీ పండుగ రోజు మండలంలోని పలు గ్రామాల్లో శని వారం ఉదయం నుండే ఆడపడ ుచులు తమ సోదరుల వద్దకు తం ులివేళ్లడం కనిపించింది తమా అక్కలు చెల్లెల్లు చేత రాఖీలు కట్టించుకున్న సోదరులు వారి ఆశీర్వాదం తీసుకున్నారు సామూహికంగా పండుగ సంబరాలు జరుపుకున్నారు

# గూడూరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

తుడుందెబ్బ మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ ఆదివాసీలకు కల్పించిన రాజ్యాంగ హక్కులను సక్రమంగా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. ఎక్కడ ఆదివాసీ సమాజానికి అన్యాయం జరిగినా ఐక్యరాజ్యసమితి స్పందించాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, జెఎసి కన్వీనర్ కొట్టెం ముఖర్జీ మాట్లాడుతూ అటవీ అధికారులు అటవీ హక్కుల చట్టాన్ని గౌరవించాలని, పోడు వ్యవసాయం చేసుకునే ఆదివాసీలపై దాడులు మానుకోవాలన్నారు. మండలంలోని అటవీ అధికారులు ఆదివాసీల పట్ల తమ పద్దతి మార్చుకోవాలన్నారు. రాష్ట్రంలోని



ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ ఉద్యోగుల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ, దాని అనుబంధ సంఘాల నాయకులు అయిలబోయిన సమ్మక్క, బొల్లి సారయ్య, చాపల నాగయ్య, పొడుగు సుమంత్, మూతి భద్రి, ఈసం రమేష్, వెంకన్న, నాగేష్, ఎర్రయ్య, మంగయ్య, పాపారావు, సుధాకర్, కిరణ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎంపి పరామర్శ



*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

గూడూరుకు చెందిన పేరాల వెంకన్న ఈనెల 8న అనారోగ్యంతో మృతి చెందగా మహబూబాబాద్ మాజీ ఎంపి మాలోతు కవిత శనివారం ఆయన కుటుంబ సభ్యులను, సోదరులు రాము, సురేందర్‌లను పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎంపి వెంట బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సంపత్‌రావు, దేవేంద్రచారి పాల్గొన్నారు.

## రైతుబీమా కొరకు ధరఖాస్తు చేసుకోండి

*ుగూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

మండలంలో భూభారతి పోర్టల్ ద్వారా కొత్తగా పట్టాపాస్‌బుక్ పొందిన వారు, గడచిన జూన్ 5 నాటికి రెవెన్యూ పట్టా, ఆర్ఓఎఫ్ఆర్ హక్కుపత్రాలు పొందిన వారు రైతుబీమా కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని గూడూరు వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ కోరారు. ఇంతకు ముందే ధరఖాస్తులు చేసుకొని ఉన్న వారు మళ్లీ ధరఖాస్తు చేసుకోనవసరం లేదన్నారు. రైతుబీమాలో నామినీ పేరు, ఫోన్ నంబర్ మార్పు చేసుకోవడానికి కూడా ఈనెల 12 వరకు అవకాశం ఉందన్నారు. అర్హులైన రైతులు తమ ధరఖాస్తు ఫారం, ఆధార్‌కార్డు, పట్టాపాస్‌బుక్, నామినీ ఆధార్‌కార్డులతో సంబంధిత ఎఇఓలను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత జన్మదిన వేడుకలు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మండేపల్లి లోని ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో తెలంగాణ ఉద్యమ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగ రావ్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి,వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి,భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో,సిరిసిల్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన నాయకుడు చీటీ నర్సింగ రావు అని పేర్కొన్నారు.నిండు,నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గజబింకర్ రాజన్న,కోడి అంతయ్య,మాట్ల మధు,వలకొండ వేణు గోపాల్ రావు,జక్కుల నాగరాజు,గుగ్గిళ్ళ అంజయ్య,సిలివేరి నరసయ్య,నవీన్ రావ్,మోతే మహేష్,నందగిరి భాస్కర్,బండి జగన్,సిలివేరీ చిరంజీవి,అమర్ రావు,గుండు ప్రేమ్,చక్రి,అనిల్ గౌడ్,ఆఫ్రోజ్, వ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎగుర్ల ప్రశాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ని ప్రధాని చెయ్యడమే లక్ష ్యంగా పనిచేయాలన్నారు.భవిష్యత్తులో రానున్న రాజకీయ కీలక పదవుల్లో యువత ముందుండాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,సీనియర్ నాయకులు మాందాటి తిరుపతి యాదవ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, పొన్నం ప్రకాష్ గౌడ్,బైరీ వేణు,కుమార్,ప్రశాంత్,చందు,రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## రైతు భీమా దరఖాస్తులకు ఆహ్వానం

*గంగారంఆగస్టు09 ప్రభాతవార్త:*

అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతి కైనా పోర్టల్ ద్వారా కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు 5 జూన్ 2025 వరకు రెవెన్యూ పట్టా కానీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా కానీ వచ్చిన వాళ్ళు మాత్రమే రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని,ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేయనవసరం లేదు .రైతు బీమా లో నామిని పేరు మరియు ఫోన్ నెంబర్ మార్పు చేసుకోవడానికి కూడ అవకాశం ఉందని 12082025వ తేదీ వరకు మాత్రమే. చివరి అవకాశం ఉందని ,18 నుంచి 59 సంవత్సరాల వరకు ఉన్న రైతులు మాత్రమే అర్హులు అని మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్ ఒక్కప్రకటనలో తెలిపారుమరిన్ని వివరాలకు మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని ఆయన అన్నారు

## పండుగల వేళ...విశాద హేల

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

వరస పండుగల వేళ గూడూరులో విశాద ఛాయలు అలుముకున్నాయి. వరసగా ఉన్న రాఖీపౌర్ణమి, బోనాల వేడుకలకు సంబంధించి పట్టణానికి చెందిన కుటుంబాలు ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు జరుపుకుంటుండగా దురదృష్టవశాత్తు కొన్ని కుటుంబాలు తీవ్ర విశాదంలో మునిగిపోయాయి. దీనికి ఇటీవల చోటు చేసుకుంటున్న వరస మరణాలే కారణం. ఒకరి తర్వాత ఒకరు అన్నట్లుగా గడచిన వారం రోజుల్లోనే పలువురు ఆకస్మిక మరణాలకు గురికాగా ఆ కుటుంబాలు పుట్టెడు దుఃఖంతో ఉన్నాయి. ఈ విశాద పరిస్థితుల నేపథ్యంలో ఒక ప్రాంతంలో ఆదివారం జరగాల్సిన బోనాల పండుగను వాయిదా వేసుకున్నారు. గొల్లగూడెం ప్రాంతానికి చెందిన కోరె మల్లమ్మ ఈనెల 6న హఠాన్మరణం చెందగా మూడు రోజుల తేడాతోనే శుక్రవారం ఆదే ప్రాంతానికి చెందిన మండల కొమురమ్మ మృతి చెందారు. అదే రోజు గూడూరుకు చెందిన పేరాల వెంకన్న మృతి చెందగా యుఎస్‌లో ఉన్న అతని కొడుకు రాకకొరకు ఎదరుచూస్తుండడంతో ఇంకా అంత్యక్రియలు కాలేదు. అంతకు ముందు వడ్డెరిగూడెంకు చెందిన ఓర్సు పెద్దఎల్లయ్య, గూడూరుకు చెందిన శీలం పద్మ మృతి చెందారు. ఇలా కొద్ది రోజుల తేడాతోనే ఇటీవల గూడూరులో పలువురు మృతి చెందగా పండుగల వేళ ఒకవైపు మోదం, మరోవైపు ఖేదం అన్నచందగా మారింది.

## బావిలో దూకి ఆత్మహత్య

*గూడూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త*

మండలంలోని సీతానాగారం శివారు ఆకులబండతండాకు చెందిన తాటి రాకేష్ (45) తండా సమీపంలోని వ్యవసాయబావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల క్రితం ఇంటి నుండి కనిపించకుండా పోయిన రాకేష్ శనివారం మధ్యాహ్నాం వ్యవసాయబావిలో శవంగా తేలడం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారమిచ్చారు. పెయింటర్ వృత్తి కొనసాగిస్తున్న రాకేష్ మద్యం అలవాటు కారణంగా అనారోగ్యానికి, మానసిక వేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు అతని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈనెల 6న వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి వెళ్లి వచ్చిన రాకేష్ ఆ తెల్లవారి ఉదయం నుండి కనిపించకుండా పోయాడని, అతని ఆచూకి కొరకు ప్రయత్నిస్తుండగా తండా శివారులోని వ్యవసాయబావిలో అతని మృతదేహం కనిపించిందని, తన భర్త మృతి విషయంలో ఎవరిపై అనుమానాలు లేవని రజిత తన ఫిర్యాదులో పేర్కొందని ఎస్ఐ తెలిపారు.

# సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



*వరంగల్ బ్యూరో,ఆగస్టు 9, ప్రభాత వార్త*

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజులలోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17వేల ఎకరాలలో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సిఈఓ రామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



*నర్సంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త*

ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి రాబోయే భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నర్సంపేట పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు గిరిజన సాంప్రదాయాలు, నృత్యాలు చేస్తూ అమరవీరుల స్తూపం నుండి పాకాల రోడ్డు లోని కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా పాల్గొని కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికతను నేర్పింది ఆదివాసీలేనన్నారు. ప్రకృతిని దైవంగా భావించే సాంస్కృతి ఆదివాసి గిరిజనులదని అన్నారు. గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు అందించేందుకు చేస్తున్న కార్యక్రమాల డాక్యుమెంటేషన్ పక్కగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని 13 మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు సందర్శించి పరిష్కార నిమిత్తం తన దృష్టికి తీసుకురావాలన్నారు. గిరిజనుల హక్కులను రక్షి స్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొకావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలి

## ములుగు జిల్లా అంటేనే ఆదివాసుల జిల్లా

## ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్



*ప్రభాత వార్త ఏటూరు నాగారం ఆగస్టు 9:*

ఆదివాసీలు ఉన్నత లక్ష ్యం సాధించే దిశగా ముందుకు సాగాలని,ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వంనిరంతరం కృషి చేస్తుందని, ములుగు జిల్లా అంటేనే ఆదివాసి జిల్లా అని , జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవము సందర్భంగా శనివారం ఆదివాసి నాయకులు, అధికారులు గిరిజనులు స్థానిక వై జంక్షన్ నందు గల కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . అనంతరం వై జంక్షన్ నుండి ఆదివాసి నాయకులు గిరిజనులు సాంప్రదాయంత్యాలతో ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకటి. ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసి చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసు కోవడం జరిగిందని అన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించు కోవాలని సూచించారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. రానున్న రోజులలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యాలు పలువురినిఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డి. డి. పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, ఆదివాసీ నాయకులు, సంబంధిత అధికారులు, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## -రాఖీపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మురళినాయక్

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు9,ప్రభాతవార్త:*



ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం రాఖీపౌర్ణమి



పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సొదరిమణులు మాలోతు సరోజ, లకావత్ పద్మతో పాటు పలువురు మహిళలు ఎమ్మెల్యే మురళినాయక్‌కు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపి వారు మాట్లాడుతూ రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. ప్రజలలో సహోదర తత్వాన్ని మరింత పెంచుతుందని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్‌లు, సొలార్‌ప్లాంట్లు, డైరీ, పౌల్ట్రీఫామ్, రైస్, జిన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేసి మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి సాదించేందుకు ప్రొత్సాహం అందిస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని ఆడబిడ్డల భద్రత, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రామప్పను సందర్శించిన కెనడా దేశస్థురాలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలం లోని ప్రపంచ ప్రసిద్ది గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం కెనడా దేశానికి చెందిన మారిషన్ కేథరిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం టూరిజం గైడ్ విజయ్ వారికి రామప్ప ఆలయ చరిత్ర, కట్టడం, శిల్పకళా నైపుణ్యం గురించి వివరించారు. రామప్ప కట్టడం చాలా అద్భుతంగా ఉందని, ఆలయంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని కొనియాడారు. అనంతరం రామప్ప సరస్సు అందాలను తిలకించారు. వారి వెంట స్టేట్ టూరిజం గైడ్ సాయినాథ్ ఉన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబుకు రాఖీ కట్టిన మహిళా నాయకురాళ్లు

*కాటారం, ఆగష్టు 9, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించు కొని హైదరా బాద్ బంజారహిల్స్ లోని మినిష్టర్ క్వార్టర్స్‌లో రాఖీలు కట్టి శుభాకాంక్షలను తెలియజేశారు. రాఖీ కట్టిన వారిలో మహిళా కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, కనకం లక్ష్మీ, డాక్టర్ ఎలుబాక సుజాత, దుర్గం లలిత, తెప్పెల రజిత తదితరులు ఉన్నారు.